




# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com





పాలగోని రాజేష్ గౌడ్ - సంపాదకులు 9100900931 www.saisuryaa.com



ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 51 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- ఆదివారం - 11 - మే - 2025


## ఆర్మీకి గుడ్ న్యూస్ చెప్పిన డీఆర్డీఓ... త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో పాల్గొనే రోబో



సైనిక కార్యకలాపాల కోసం డీఆర్డీఓ హ్యూమనాయిడ్ రోబో రూపకల్పన

ప్రమాదకర పరిస్థితుల్లో సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోలు

2027 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యం

## డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ డాక్టర్.. హైదరాబాద్ లో ఘటన



ఏడాదిలో రూ.70 లక్షల డ్రగ్స్ కొనుగోలు చేసిన మహిళా వైద్యురాలు

ప్రముఖ ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యురాలు

ముంబైలోని డ్రగ్ డీలర్ కు వాట్సాప్ లో ఆర్డర్

## ఢిల్లీకి చేరుకుంటున్న జమ్ముకశ్మీర్, పంజాబ్ లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు



భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం

జమ్ముకశ్మీర్, పంజాబ్ లలో విద్యనభ్యసిస్తున్న వేలాది మంది తెలుగు విద్యార్థులు

ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల చొరవతో విద్యార్థులను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పంజాబ్, జమ్మూకశ్మీర్‌లలో విద్యనభ్యసిస్తున్న మిగతా..2లో

# భవిష్యత్తులో జరిగే ఏ ఉగ్రదాడినైనా యుద్ధంగానే పరిగణిస్తాం : భారత్!

## ప్రధాని మోద్షీ రత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి

ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది

పాక్ ఉగ్రదాడులను విరమించుకోకపోతే భారత్ దాన్ని యుద్ధంగా భావించి కఠినంగా వ్యవహరిస్తుంది

పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు

పాక్ ఉగ్రదాడికి దిగితే దాన్ని యుద్ధంగా పరిగణిస్తామని అంటోంది

100 మందికి పైగా ఉగ్రవాదులను చనిపోయినట్టుగా సమాచారం

భారత్ గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశంలో ఈ దాడులను తిప్పికొట్టింది



న్యూఢిల్లీ : భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. పాక్ కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. అయితే తాజాగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. పాక్ ఉగ్రదాడికి దిగితే దాన్ని యుద్ధంగా పరిగణిస్తామని అంటోంది. ప్రధాని మోద్షీ రత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. గత రెండు రాత్రులు భారత్ పై డ్రోన్‌తో దాడి చేసేందుకు మిగతా..2లో



## మోదీ గారూ, పాకిస్థాన్‌ను ప్రపంచ పటంలో లేకుండా చేయండి: మాజీ మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తొలగించాలని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ సైనికులకు సంఘీభావం తెలిపే కార్యక్రమంలో మిగతా..2లో



## భారత సైన్యం ప్రదర్శించిన పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను: కేసీఆర్

భారత సైన్యంపై కేసీఆర్ ప్రశంసలు

ఉగ్రవాదం అంతం కావాలని పిలుపు

దేశ రక్షణలో సైన్యం అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా మిగతా..2లో

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లపై మంత్రి సీతక్క గుడ్ న్యూస్




హైదరాబాద్ : : గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఆర్థిక పరమైన డిమాండ్లను కొంత సమయం తీసుకున్నా మిగతా వాటిని వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## మిస్‌వరల్డ్ పోటీలు వాయిదా వేయలేం! ప్రతిష్టను దెబ్బ తీయాలని కవిత చూస్తోంది



హైదరాబాద్ : మిస్ వరల్డ్ కాంపిటీషన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన కామెంట్స్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయంలో ఉన్నాం కదా అని ఏదో ఒకటి మాట్లాడాలి అన్నా ఆలోచన ఆమెదన్నారు. మిగతా..2లో

## ఆఫ్ఘనిస్థాన్ వైపు భారత్ మిసైల్స్ ప్రయోగిస్తోందన్న పాక్ ఆర్మీ.. తీవ్రంగా స్పందించిన విక్రమ్ మిస్రీ




- పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవన్న విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ
- 'ఆపరేషన్ సింధూర్' చేపట్టినప్పటి నుంచి పాక్ అవాస్తవాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం
- ఆఫ్ఘనిస్థాన్ ను భారత్ క్షిపణులతో లక్ష్యంగా చేసుకుంటోందన్న ప్రకటన ఖండన
- గతంలో ఆఫ్ఘన్ ప్రజలను ఎవరు లక్ష్యంగా చేసుకున్నారో అందరికీ తెలుసునని వ్యాఖ్య

న్యూఢిల్లీ : భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో, పాకిస్థాన్ అనవసర ఆరోపణలతో అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి ప్రపంచవ్యాప్తంగా మిగతా..2లో

# భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

త్రివిధ దళాధిపతులు, సీడీఎస్, రక్షణ మంత్రితో ప్రధాని నివాసంలో సమావేశం

గంటల ముందే ప్రధానితో అజిత్ దోవల్ భేటీ

ప్రధానితో వరుసగా భేటీ అవుతున్న దోవల్


వివరాలు 2లో..

న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు.



## విడదల రజిని అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్..!

అమరావతి : : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, వైసిపి కీలక నేత విడదల రజినికి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే వరుస కేసులను ఎదుర్కొంటున్న విడదల రజిని.... ఇప్పుడు మరో చిక్కుల్లో పడింది. తాజాగా మాజీ మంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ అయ్యాడు. విడదల రజిని కారులో ఉన్న శ్రీకాంత్ రెడ్డిని... పోలీసులు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమె కారును ఆపి, శ్రీకాంత్ రెడ్డి ని అరెస్ట్ చేశారు.

# నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు

## కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచా...

జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్

నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి

సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ

ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం

ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ



అమరావతి : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు.


## నేడు శ్రీసత్యసాయి జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన




- వీర జవాన్ మురళీ నాయక్ పార్థివదేహానికి నివాళులు అర్పించనున్న మంత్రి
- ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. అంత్యక్రియల్లో పాల్గొననున్న లోకేశ్
- రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు జరిపిస్తామన్న మంత్రి

అమరావతి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు (ఆదివారం) శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. యుద్ధభూమిలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ పార్థివదేహానికి మంత్రి నివాళులు అర్పిస్తారు. అనంతరం ఆయన కుటుంబ మిగతా..2లో

## ఆపరేషన్ సిందూర్: నెటిజన్లు ఏం చేయాలి... ఏం చేయకూడదు?



2లో

- ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇంటర్నెట్ వినియోగదారులకు కేంద్రం హెచ్చరిక
- ఆన్‌లైన్‌లో బాధ్యతాయుత ప్రవర్తన, తప్పుడు సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచన
- పాకిస్థాన్ మూలాలున్న కంటెంట్‌ను ఓటీటీల నుంచి తొలగించాలని ఐ%డ%బీ శాఖ ఆదేశం
- జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రకటన

## ఆర్మీకి గుడ్ న్యూస్ చెప్పిన డీఆర్డీఓ...
# త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో పాల్గొనే రోబో

న్యూఢిల్లీ : భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ రోబో ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, ఆపరేటర్ల :- ప్రస్తుతం ఈ రోబో ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, ఆనుంచి అందే ఆదేశాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకుని, సంక్లిష్టమైన పనులను కూడా పూర్తిచేయగల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శాస్త్రవేత్తల బృందం నిరంతరం కృషి చేస్తోంది. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, భారత సైన్యానికి ఈ అధునాతన రోబోలను అందించాలనే లక్ష్యంతో పరిశోధకులు ముందుకు సాగుతున్నట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. ఈ హ్యూమనాయిడ్ రోబోలు అందుబాటులోకి వస్తే, భారత సైనిక సామర్థ్యం మరింత ఇనుమడిస్తుందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ డాక్టర్.. హైదరాబాద్ లో ఘటన

హైదరాబాద్ : హైదరాబాద్ లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న మహిళ డ్రగ్స్ కు బానిసగా మారడం నగరంలో కలకలం రేపుతోంది. తన వద్దకు వచ్చే రోగులకు డ్రగ్స్ హానికరమని చెప్పాల్సిన వైద్యురాలే వాటిని తీసుకోవడం విస్మయం కలిగిస్తోంది. ఒక్క సంవత్సరంలోనే సుమారు రూ.70 లక్షల విలువైన మాదకద్రవ్యాలను సదరు వైద్యురాలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వైద్యురాలి వ్యవహారంపై సమాచారం అందడంతో నిఘా పెట్టారు. తాజాగా రూ.5 లక్షల విలువైన డ్రగ్స్ ను డెలివరీ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ పేటలోని ఏపీఏహెచ్‌సీ కాలనీకి చెందిన మహిళా వైద్యురాలు సిటీలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. డ్రగ్స్ కు బానిసైన డాక్టర్.. కొన్నేళ్లుగా వాటిని వినియోగిస్తున్నారు. ముంబైకి చెందిన డ్రగ్ డీలర్ వాన్స్ టక్కర్‌ను వాట్సాప్ లో సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ కు ఆర్డర్ చేశారు. ఆన్ లైన్ లో డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడంతో వాన్స్ తన సహాయకుడు బాలకృష్ణ రాంప్యార్ రామ్ ద్వారా కొకైన్ పంపించాడు. నగరానికి కొకైన్ తీసుకొచ్చిన రాంప్యార్.. ఆ ప్యాకెట్ ను డాక్టర్ కు అందిస్తుండగా పోలీసులు సీన్ లోకి ఎంటరయ్యారు. డాక్టర్ తో పాటు రాంప్యార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుల నుంచి 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఢిల్లీకి చేరుకుంటున్న జమ్మూకశ్మీర్, పంజాబ్ లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

తెలుగు విద్యార్థులు తీవ్ర ఆందోళనతో తమ స్వస్థలాలకు పయనమవుతున్నారు. ముఖ్యంగా, ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తున్న నేపథ్యంలో, విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు విద్యార్థులను తక్షణమే ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించాయి. దీంతో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వారిని సురక్షితంగా తరలించేందుకు చర్యలు చేపట్టాయి.నిన్న రాత్రి పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో బ్లాక్-అవుట్ విధించడం, అమృత్‌సర్, జలంధర్ వంటి సున్నితమైన ప్రదేశాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించడంతో విద్యార్థుల్లో భయాందోళనలు మరింత పెరిగాయి. పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పీయూ)లో చదువుకుంటున్న సుమారు 70 మంది తెలుగు విద్యార్థులు ఈరోజు ఢిల్లీకి చేరుకున్నారు. ఈ యూనివర్సిటీలోనే దాదాపు రెండు వేల మందికి పైగా తెలుగు విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.ఢిల్లీకి చేరుకున్న విద్యార్థులు మాట్లాడుతూ, గత రెండు రోజులుగా తమ యూనివర్సిటీ మీదుగా పాక్ డ్రోన్లు వెళ్లాయని, వాటిని భారత బలగాలు అడ్డుకున్నాయని తెలిపారు. డ్రోన్ల సంచారాన్ని గమనించిన యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే హాస్టళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని సూచించినట్లు వివరించారు. తెలుగు విద్యార్థులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాయి. ఢిల్లీలోని ఏపీ భవన్, తెలంగాణ భవన్‌లలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, టోల్‌ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చాయి. ఈ నెంబర్లకు పంజాబ్, జమ్ముకశ్మీర్‌లలోని విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున కాల్స్ వస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మార్గం ద్వారా విద్యార్థులను ముందుగా ఢిల్లీకి తరలించి, అక్కడి నుంచి వారి వారి స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మోదీ గారూ, పాకిస్థాన్‌ను ప్రపంచ పటంలో లేకుండా చేయండి: మాజీ మంత్రి మల్లారెడ్డి

మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠంలో భారత సైన్యానికి మద్ద తుగా ఆపరేషన్ సిందూర్ పేరిట సంఘీభావ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌తో మనం ఇప్పటికీ బాధలు పడుతూనే ఉన్నాం. వాళ్లు ఉగ్రవాదులను పోషిస్తున్నారు" అని మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి, "మోదీజీ, పాకిస్థాన్‌ను లేపేయండి. పాకిస్థాన్‌ను ముక్కలు ము క్కలు చేసి ప్రపంచ మ్యాప్‌లో లేకుండా చేయండి. మనకు స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయింది. కానీ అదే పాక్ తో ఎప్పటికీ ఇబ్బందులు పడుతున్నాం" అన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయా లని ఆయనలని డిమాండ్ చేశారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండా లని ప్రజలకు మల్లారెడ్డి పిలుపునిచ్చారు. "మనం సరిహద్దుల్లో పోరాటం చేయలేకపోవచ్చు, కానీ మన సైనికుల కోసం కనీసం రక్తదానం చేయడానికైనా సిద్ధంగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పా ల్గొన్న హరీశ్ రావు, మల్లారెడ్డి, వివేకానంద త్రివర్ణ పతాకాలను చేతబట్టి సైన్యానికి మద్దతుగా నినాదాలు చేశారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లపై మంత్రి సీతక్క గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

శనివారం హైదరాబాద్ అంబర్ పేటలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీ కార్యదర్శుల చేతుల్లో ఉందనేది వాస్తవం అన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని ఈ సమీక్షకు కార్యదర్శుల సంఘం నేతలను ఆహ్వానిస్తామని చెప్పారు.

కార్యదర్శులపై పని భారం నిజమే: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో గ్రామాల్లో వీఆర్ఏ, వీఆర్వోల వ్యవస్థ రద్దయిందని దాంతో వారి పని భారం కూడా కార్యదర్శులపైనే పడుతోందని అలాగే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ఆ పని ఒత్తిడి కూడా కార్యదర్శులపైనే ఉందని సీతక్క అన్నారు. బీసీలుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే స్థానిక సంస్థలకు ఎన్నికలు ఆలస్యం జరిగిందని త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులకు సర్వీస్ యాడింగ్, అక్రిమెంట్ లు, రెగ్యులరైజేషన్ లతో వారి సమస్యల పరిష్కారం చూపుతామన్నారు. చెక్ పవర్ విషయంలో సమీక్ష చేసి కార్యదర్శుల ఉద్యోగ భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్యలు వస్తే పై అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 93 వేల మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది అందరికీ గ్రీన్ చానల్ ద్వారా జీతాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. పెండింగ్ బిల్లలను క్లియర్ చేస్తామని భరోసా ఇచ్చారు.

## మిస్‌వరల్డ్ పోటీలు వాయిదా వేయలేం! ప్రతిష్టను దెబ్బ తీయాలని కవిత చూస్తోంది

మొదటి పేజీ తరువాయి

మిస్‌వరల్డ్ కాంపిటీషన్‌లను పోస్ట్ ఫోన్ చేయడం లేదా రద్దు చేయడం లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వానికి చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నేడు చాలా సేఫెస్ట్ ప్లేస్ అని.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చని.. తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్లు ప్రపంచవ్యాప్తంగా చూసే ఈవెంట్లను చేయవచ్చని.. ఒక 4, 5 నెలల క్రితం ఈ ప్లేస్ తెలంగాణను సెలెక్ట్ చేశారని తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టుకున్నారని అన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటెడ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే డెఫినెట్‌గా తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తదని, వాళ్లు పోటీలు నిర్వహించాలి అని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ పోన్ చేయలేమని స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీస్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ కాంపిటీషన్‌లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.అలాగే వాళ్లతో పాటు వాళ్ళ కుటుంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని చెప్పారు. వీళ్లతో పాటు ఈ ఇవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలామంది ఇక్కడే ఉన్నారని, వాళ్ళు తీసుకోవాల్సిన నిర్ణయం అది అని చెప్పుకొచ్చారు. కవిత ఒక తెలంగాణ నాయకురాలుగా ఉండి ఆమె ఒక రాజకీయ నాయకురాలిగానే కాకుండా ఇంతో అంతో ఇంకితజ్ఞానం ఉండి అమెరికాలో కూడా చదువుకొని వచ్చింది.. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పరిధి ఏంటి అనేది ఆమెకి అర్థం అయి ఉండాలన్నారు. కానీ రాజకీయం చేయాలనే దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపీ చామల కోరారు.

# నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు

మొదటి పేజీ తరువాయి



కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. "జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్

## భవిష్యత్తులో జరిగే ఏ ఉగ్రదాడినైనా యుద్ధంగానే పరిగణిస్తాం : భారత్!

మొదటి పేజీ తరువాయి

పాక్ ప్రయత్నించగా అది విఫలం అయింది. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు భారత్ పై ఉగ్రదాడి జరిగితే దాన్ని యుద్ధంగా పరిగణించి తదనుగుణంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాక్ ఉగ్రవాద దాడులను భారత్ ఇకపై సహించబోదని ప్రభుత్వ నిర్ణయం స్పష్టం చేసింది. ఇప్పటికైనా పాక్ ఉగ్రదాడులను విరమించుకోకపోతే భారత్ దాన్ని యుద్ధంగా భావించి కఠినంగా వ్యవహరిస్తుంది. ఏప్రిల్ 22న పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రవాద సంస్థ టీఆర్ఎఫ్ పహల్గామ్‌లో ఉగ్రదాడికి పాల్పడింది. ఇందులో 26 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. భారత పర్యాటకులను తమ మతాన్ని అడిగి మరి కాల్చారు. దీని కారణంగా దేశవ్యాప్తంగా పాకిస్థాన్‌పై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. ఇందులో 100 మందికి పైగా ఉగ్రవాదులను చనిపోయినట్టుగా సమాచారం. కానీ పాక్ నుంచి ఎలాంటి స్పందన లేదు. కానీ పలువురు కీలక ఉగ్రవాదుల అంత్యక్రియల్లో మాత్రం పాక్ అధికారులు పాల్గొన్నారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహర్ కుటుంబానికి చెందిన 10 మంది కూడా ఈ దాడిలో హతమయ్యారు. భారత్ చర్యతో ఆగ్రహించిన పాకిస్థాన్ గురువారం రాత్రి జమ్మూ సహా పలు నగరాల్లో 400 టర్కీ డ్రోన్లతో దాడి చేసింది. అయితే భారత్ గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశంలో ఈ దాడులను తిప్పికొట్టింది. ఆ తర్వాత శుక్రవారం రాత్రి మరోసారి భారత్‌లోని 26 నగరాలపై పాక్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఇది కూడా విఫలం అయింది. భారత్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాక్ ప్రయత్నించింది. గత రాత్రి పాకిస్థాన్‌కు చెందిన ఆరు వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

## భారత సైన్యం ప్రదర్శించిన పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

తాను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ఉగ్రవాద నిర్మూలనకు సానుకూల దృక్పథంతో ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అప్పుడే ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, శాంతిని స్థాపించగలమని తెలిపారు. భారత సైన్యం ఎంతటి వీరోచితంగా దాడులు నిర్వహించిందో, అంతే అప్రమత్తతతో దేశ రక్షణ విధుల్లో నిమగ్నమై ఉండాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశ రక్షణ విషయంలో తామెవరికీ తీసిపోమని నిరూపించేలా మన సైనికులకు అపారమైన శక్తి సామర్థ్యాలు ఉండాలని తాను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు సైన్యం నిరంతర అప్రమత్తతతో, శక్తియుక్తులతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆఫ్ఘనిస్థాన్ వైపు భారత్ మిసైల్స్ ప్రయోగిస్తోందన్న పాక్ ఆర్మీ.. తీవ్రంగా స్పందించిన విక్రమ్ మిస్రీ

మొదటి పేజీ తరువాయి

మద్దతు లభిస్తున్న తరుణంలో, పాకిస్థాన్ చేస్తున్న కుతంత్రాలను, ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌ను భారత్ క్షిపణులతో లక్ష్యంగా చేసుకుంటోందని పాక్ చేస్తున్న నిరాధార ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు.ఆఫ్ఘనిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకుని భారత్ క్షిపణి ప్రయోగాలు చేపడుతోందంటూ పాకిస్థాన్ సైనిక అధికారులు చేసిన తప్పుడు ప్రకటనలపై విక్రమ్ మిస్రీ స్పందించారు."పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరధారమైనవి. ఆఫ్ఘన్ ప్రజలకు మా దేశం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గడిచిన ఏడాదిన్నర కాలంగా అక్కడి మౌలిక సదుపాయాలను, ప్రజలను ఎవరు లక్ష్యంగా చేసుకుంటున్నారో (పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ) ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన పనిలేదని భావిస్తున్నాను. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం సొంత దేశ ప్రజల నుంచే తీవ్ర వ్యతిరేకతను, విమర్శలను ఎదుర్కొంటోంది" అని మిస్రీ తెలిపారు.భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సంబంధాలను దెబ్బతీసేందుకే పాకిస్థాన్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తోందని ఆయన పరోక్షంగా సూచించారు.పాకిస్థాన్ ఆర్మీ అధికారుల తీరును విమర్శిస్తూ, "భారత ప్రభుత్వంపై ఇక్కడి పౌరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తారని, తద్వారా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనవుతుందని పాకిస్థాన్ ఆర్మీ ప్రతినిధులు భ్రమల్లో సంతోషం వెతుక్కుంటున్నారు. కానీ, అనూహ్యంగా పాకిస్థాన్ ప్రజలే తమ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టడంతో ఆశ్చర్యపోవాల్సిన దుస్థితి వారికి ఎదురైంది" అని మిస్రీ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిదానికీ ఒక నిర్దిష్టమైన విధానం ఉంటుందని, ఆ విషయం పాకిస్థాన్‌కు తెలియకపోవడం ఆశ్చర్యం కలిగించదని ఆయన ఎద్దేవా చేశారు.

## నేడు శ్రీసత్యసాయి జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన

మొదటి పేజీ తరువాయి




సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొంటారు. రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు జరిపిస్తామని నిన్న మంత్రి లోకేశ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక, వీర జవాన్ మృతిపై మంత్రి లోకేశ్ శు క్రవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూకశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. జవాన్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు. మురళీ నాయక్ స్వస్థలం ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. అయితే, ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయారు. ఆయన పార్థివ దేహం ఈరోజు స్వగ్రామానికి చేరుకోనుంది. మురళీ నాయక్ మృతితో స్వగ్రామం కల్లి తండాలో విషాదం అలుముకుంది.

## భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం ఇరు దేశాల మధ్య వాతావరణం వేడెక్కింది. దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు భారత సైన్యం ప్రకటించింది. ఆ తర్వాత పాకిస్థాన్ వైపు నుంచి వస్తున్న డ్రోన్ దాడిని భారత్ దీటుగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ తన నివాసంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్స్టాఫ్ డిఫెన్స్ (సీడీఎస్), రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో సమావేశమయ్యారు. దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి కొన్ని గంటల ముందే, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో దోవల్ తరచుగా ప్రధానమంత్రితో చర్చలు జరుపుతున్నారు.

## ఆపరేషన్ సిందూర్: నెటిజన్లు ఏం చేయాలి... ఏం చేయకూడదు?

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ అనంతరం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారతీయ ఇంటర్నెట్ వినియోగదారుల కోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేయగా... ఓటీటీ వేదికలకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఐ-బీ) దిశానిర్దేశం చేసింది. ఆన్‌లైన్‌లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టాలని ఈ సూచనల ద్వారా ప్రభుత్వం కోరింది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలు ఆన్‌లైన్‌లో వ్యవహరించాల్సిన తీరుపై స్పష్టమైన 'చేయాల్సినవి, చేయకూడనివి' జాబితాను విడుదల చేసింది. సోషల్ మీడియా వేదిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ద్వారా ఈ వివరాలను పంచుకుంది. "క్లిష్టమైన ఆన్‌లైన్ భద్రతా హెచ్చరిక. సైబర్ భద్రతా జాగ్రత్తలను ఎల్లప్పుడూ పాటించండి. ఆన్‌లైన్‌లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండండి - వలల్లో లేదా తప్పుడు సమాచారంలో చిక్కుకోవద్దు. దేశభక్తితో, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండండి. డిజిటల్‌ఇండియా ఆపరేషన్ సిందూర్" అని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తన పోస్టులో పేర్కొంది.

ముఖ్య సూచనలు:

చేయాల్సినవి: అధికారిక సలహాలు, హెల్ప్‌లైన్ నంబర్లు, ధృవీకరించబడిన సహాయక చర్యల సమాచారాన్ని మాత్రమే పంచుకోవాలి. ఏదైనా వార్తను ఇతరులకు పంపే ముందు అధికారిక వనరులతో దాని వాస్తవికతను నిర్ధారించుకోవాలి. నకిలీ వార్తలు లేదా తప్పుడు సమాచారం కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు నివేదించాలి.

చేయకూడనివి: సైనిక దళాల కదలికలకు సంబంధించిన సమాచారాన్ని పంచుకోకూడదు. ధృవీకరించని సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేయకూడదు. హింసను ప్రేరేపించే లేదా మత ఘర్షణలకు దారితీసే పోస్టులకు దూరంగా ఉండాలి. తప్పుడు సమాచారం లేదా వదంతులపై ఫిర్యాదు చేయడానికి వాట్సాప్ నంబర్ (8799711259) మరియు ఈమెయిల్ (socialmedia@pib.gov.in) చిరునామాను కూడా ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అందుబాటులోకి తెచ్చింది.

ఓటీటీలకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాలు:


మరోవైపు, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కూడా ఆపరేషన్ సిందూర్ పరిణామాల నేపథ్యంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా స్ట్రీమింగ్ సర్వీసులు, ఇతర మధ్యవర్తిత్వ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. "జాతీయ భద్రత దృష్ట్యా, భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు, మధ్యవర్తులు... పాకిస్థాన్‌కు చెందిన వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు, ఇతర స్ట్రీమింగ్ మీడియా కంటెంట్‌ను తక్షణమే నిలిపివేయాలి. ఇది సబ్‌స్క్రిప్షన్ ఆధారితమైనా లేదా ఇతరత్రా అందుబాటులో ఉన్నా వర్తిస్తుంది" అని మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## విడదల రజిని అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్..!

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పోలీసులకు అలాగే మాజీ మంత్రి విడదల రజినీకి తీవ్ర వాగ్వాదం జరిగింది. అసలు ఏ కేసులో శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ఈ సందర్భంగా విడుదల రజిని కోరారు. ఈ సందర్భంగా మీ పైన కూడా కేసు పెడతామంటూ సీఐ సుబ్బారాయుడు వ్యాఖ్యానించినట్లు ఓ వీడియో వైరల్ గా మారింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా... ఇప్పటికే మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు... పల్నాడు జిల్లాలో.. స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని.. బెదిరించి అక్రమంగా డబ్బులు సంపాదించారని రజినీపై ఆరోపణలు వచ్చాయి. 2.20 కోట్లు అక్రమంగా వసూలు చేశారని అభియోగం కూడా ఆమెపై ఉంది. ఈ నేపథ్యంలోనే ఆమెపై కేసు నమోదు అయింది.

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ దూరం.. కారణమిదే!



భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయిం చుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక www.saisuryaa.com

సంపాదకీయం

# ఎట్టకేలకు స్వేచ్ఛా వాణిజ్యం

## (విశ్లేషణ)

భారత్-బ్రిటన్‌ల మధ్య ప్రస్తుత వాణిజ్యాన్ని అనేక రెట్లు పెంచగలదని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాలూ గురువారం ఒక అంగీకారానికి రావటం ద్వైపాక్షిక వాణిజ్యంలో కీలక మలుపు. త్వరలో న్యూఢిల్లీలో రెండు దేశాల ప్రధానులూ సమావేశమై లాంఛనంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటారు. వివిధ అంశాలపై ఇద్దరి దృక్పథాలూ వేర్వేరు కావటం, ఇద్దరూ పట్టువిడుపులు ప్రదర్శించకపోవటం తదితర కారణాల వల్ల ఒప్పందంపై మూడేళ్లుగా ఎడతెగని చర్చలు సాగాయి. వాస్తవానికి ఇరు దేశాల వాణిజ్యమూ 2004 నుంచి ఊపందుకుంది. ముఖ్యంగా ఔషధాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలూ, సర్వీసు రంగాల్లో మన దేశం నుంచి బ్రిటన్‌కెళ్లే ఎగు మతుల పరిమాణం బాగా పెరిగింది. అదే సమయంలో బ్రిటన్‌నుంచి మన దిగుమతులు కూడా చెప్పుకోదగ్గ స్థాయికి విస్తరించాయి. నిరుటి గణాంకాల ప్రకారం బ్రిటన్ మన నుంచి 3,300 కోట్ల డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, బ్రిటన్‌కు మన ఎగుమతులు 2,300 కోట్ల డాలర్ల వరకూ వున్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవటానికీ, సరుకుల నాణ్యతను పెంచటా నికీ ఈ ఒప్పందం మార్గ నిర్దేశం చేయబోతోంది. ఒప్పందం అమల్లోకి రాగానే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 12,000 కోట్ల డాలర్లకు చేరుతుందని ఇరు దేశాలూ అంచనా వేస్తున్నాయి.యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ కష్టాలు పడు తున్న బ్రిటన్‌ను గోరుచుట్టుపై రోకటి పోటులా కరోనా మహమ్మారి కాటేసింది. దాంతో అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈయూ సభ్యదేశంగా ఆ ప్రాంత దేశాలకు ఎలాంటి అవరోధాలూ లేకుండా సాగిపోయిన ఎగుమతులు ఇప్పుడు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈయూ నుంచి వెలుపలకు రావటంవల్ల 2022 మధ్యకల్లా ఉత్పాదకత 5.5 శాతం మేర తగ్గింది.ఇక అప్పటి నుంచీ వాణిజ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి గల అవకాశాల అన్వేషణ ఎక్కువైంది. ముఖ్యంగా చురుకైన ఆర్థిక వ్యవస్థలతో ఒప్పందాలు కుదిరితే పరిస్థితి మెరుగవుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2028 నాటికి మూడో స్థానానికి ఎగబాకవచ్చన్న అంచనాలున్నాయి.అయితే కుదరబోయే ఈ ఒప్పందంపై రెండు దేశాల్లోనూ సహజంగానే విమర్శలున్నాయి. బ్రిటన్ కార్మికవర్గ ప్రయోజనాలను ప్రభుత్వం భారత్‌కు తాకట్టు పెట్టిందని అక్కడి విపక్షాల ఆరో పణ. ముఖ్యంగా స్వల్పకాలిక వీసాలపై బ్రిటన్ వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యా లకూ జాతీయ బీమా సంస్థ ఎన్ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్లపాటు మినహాయింపు ఇవ్వ టాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రాయితీ వల్ల బ్రిటన్ ఖజానా ఏటా పది లక్షల పౌండ్ల ఆదాయం నష్ట పోతుందనీ, ఈ వెసులుబాటు వినియోగించుకోవటానికి కంపెనీలు భారతీయ కార్మికులకు అధికంగా అవకాశాలిస్తాయనీ, దాంతో ఇక్కడివారి ఉపాధి దెబ్బతింటుందనీ వారి వాదన. ఇది కేవలం తాత్కాలిక ఉద్యోగాలకే వర్తిస్తుందని, బయటివారికి శాశ్వత ఉద్యోగాలిచ్చే అవకాశం ఉండబోదని ప్రభుత్వ జవాబు. ఇప్పటికే అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా 50 దేశాలకు ఇదే తరహా వెసులు బాట్లు ఇస్తుండగా భారత్‌తో కుదిరే ఒప్పందం వల్లే ఏదో జరిగిపోతుందని ఎలా అంటారని ప్రశ్నిస్తోంది. నిజానికి భారత్‌కు ఎన్ఐసీ వెసులుబాటు ఇవ్వకూడదని బ్రిటన్ భావించటం వల్లే ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మన దేశంలో సైతం ఈ మాదిరి ఒప్పందాలపై వ్యతిరేకత వుంది. ఎఫ్‌టీఏల వల్ల మన ఎగుమతులకన్నా అటునుంచి దిగుమతులు పెరుగుతాయనీ, అవి స్థానిక ఉత్పత్తులను దెబ్బతీస్తాయనీ విమర్శకుల వాదన. పర్యవసానంగా ఏర్పడే వాణిజ్యలోటు దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారి విమర్శ. అలాగే ఈ ఎఫ్‌టీఏల వల్ల ఔషధ పేటెంట్లు, డేటా వినియోగం వంటి అంశాల్లో దేశీయ పరిశ్రమలకు అన్యాయం జరుగుతుందన్న ఆరోపణ మొదటి నుంచీ వుంది. ముఖ్యంగా జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతిని సాధారణ జనం నష్టపోతారన్న విమర్శ. అక్కడి ఉత్పత్తులతో పోటీపడటం మనవాళ్లకు కష్టమవుతుందన్న వాదన సరేసరి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల నష్టాలున్నట్టే లాభాలూ వుంటాయి. ఉదాహరణకు మన తోలి ఉత్పత్తులు, దుస్తులపై బ్రిటన్‌లో ఇంతవరకూ 12 శాతం సుంకాలుండేవి. ఒప్పందం అమల్లోకొస్తే ఆ బెడద వుండదు. బ్రిటన్ మార్కెట్లలో మనతో పోటీపడే చైనాకు ఇది సమస్యాత్మకం. మన దుస్తులపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరిస్తున్న వర్తమానంలో ఇది మనకు కలిసొచ్చే అంశం. బ్రిటన్‌కు దుస్తులు, తెరలు, దుప్పట్లు వగైరాల ఎగుమతులు కనీసం 4 శాతం వరకూ పెరు గుతాయని అంచనా. అదే సమయంలో బ్రిటన్ కార్లు, విస్కీ, వైద్య ఉపకరణాలు వగైరాలు చవగ్గా లభిస్తాయి. ఉదాహరణకు ఇప్పుడు రూ. 5,000 పలికే విస్కీ ధర రూ. 3,500కు పడిపోతుంది. రాగల పదేళ్లలో మరింత తగ్గుతుంది. ఇది ఇక్కడి మద్యం పరిశ్రమకు చేటు కలిగించేదే. కార్ల పరిశ్రమలకూ జరిగేది ఇదే. ప్రస్తుతం బ్రిటన్ తయారీ కార్లపై వంద శాతం సుంకాలు విధిస్తున్నారు. అవి కాస్తా పది శాతానికి పడిపోతాయి. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గిరాకీ పెరుగుతుందని వాణిజ్య నిపుణుల భావన. లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాలు ఎగుమతులు విస్తరిస్తే మరింతగా ఎదుగుతాయని వారంటున్నారు. ఐటీ రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. ఏటా బ్రిటన్ ఐటీ సంస్థల్లో కనీసం 60,000 మంది నిపుణులకు అవకాశాలు లభిస్తా యని చెబుతున్నారు. అయితే లాభనష్టాలేమిటో ఒప్పందంపై సంతకాలయ్యాకే తెలుస్తుంది.

# సరిహద్దు రాష్ట్రాల్లో "హై అలర్ట్"..
# ప్రజలు ఇళ్లలోనే ఉండాలని కేంద్రం సూచన!



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య మొదలైన ఉద్రిక్త పరిస్థిస్తులు, ఆపరేషన్ సిందూర్' తర్వాత మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులు రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసిన సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులను అంతం చేసింది. దీంతో భారత్‌పై పాక్ కూడా ప్రతికార దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో 15 సైనిక స్థావరాలపై పాక్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భారత సైన్యం వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టింది. ఇక తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్‌పై పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి దిగింది. అప్పటికే సిద్ధంగా భారత సైన్యం ప్రత్యర్థి డ్రోన్లు, రాకెట్లను సమర్ధవంతంగా అడ్డుకొని కూల్చివేసింది. ఈ నేపథ్యంలో జమ్ము నగరం మొత్తం విద్యుత్ అంతరాయం కలిగింది. శత్రు సేనల నుంచి వస్తున్న డ్రోన్లను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో భారత సైన్యం కూల్చివేసింది. కొన్ని రాకెట్లను కూడా కూల్చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్-పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గుజరాత్ సముద్ర తీరం వెంబడి భద్రత అప్రమత్తం చేసింది. ఢిల్లీ, హర్యానా, బెంగాల్‌లో రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది. పోలీసులు, పాలనాధికారుల, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులు రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం కుదరదని ప్రబుత్వం స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సిద్ధంగా ఉండాలని ఉద్యోగస్తులకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి. స్కూళ్లను కాలేజీలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీగా భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హమీపూర్, ఉనా, బిలాస్‌పూర్ భద్రతను పెంచింది. వీటితో పాటు సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దగ్గర తనిఖీలను ముమ్మరం చేసింది. దేశంలో యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అనవసరంగా బయటకు రావొద్దని సూచనలు జారీ చేసింది. పాక్ సరిహద్దుల్లో కీలక ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో పూర్తిగా యుద్ధవాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్ము, రాజోరీ, ఉధంపూర్, శ్రీనగర్ ప్రాంతాలను చీకట్లు కమ్ముకున్నాయి. జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ వేసిన మిసైల్స్‌ను భారత సైన్యం ఆకాశంలోనే పేల్చేసింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో బోర్డర్‌కు దగ్గరగా ఉన్న జిల్లాల్లో కఠినమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రత్యేక నిఘా, బ్లాకౌట్‌లు అమలు చేస్తోంది. ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజిల్కా, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

# భారత్ ఆర్మీలో సుదర్శన చక్రం ఎస్-400, ఈ రక్షణ వ్యవస్థ గురించి పూర్తి వివరాలు ఇవే !



: ఉగ్రమూకల భరతపట్టిన భారత్పై పాకిస్థాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్కు అలావాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్పై కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్థాన్ భారత్లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్ను దొంగ దెబ్బ తీసేందుకు అర్ధరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందన గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్టే చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న, రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్థాన్కు భయాన్ని పరిచయం చేసింది. పాకిస్తాన్లోని నాలుగు, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేసిన సంగతి తెలిసిందే. అందుకే భారతదేశంపై పాకిస్తాన్ సైనిక చర్యకు విఫలయత్నం చేసింది. ఆ దాడులను అడ్డుకోవడానికి భారత్ ఉపయోగించే ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైంది. అత్యంత ప్రాణాంతకమైన ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు లేదా ఎస్ఎయం లలో అడ్డుకునే శక్తి దీనికి ఉంది. ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘ-శ్రేణి వాయు రక్షణ వ్యవస్థల్లో ఒకటి. 2014లో ఎస్-400 క్షిపణి వ్యవస్థను మొదటి చైనా కొనుగోలు చేసింది. ఎస్-400 లో మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానం, క్రూయిజ్ క్షిపణులు, వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగలదు. అటాక్ చేయగలదు.ఎస్-400 సుదూర శ్రేణి సామర్థ్యాల కారణంగా న్యాటో సభ్యులు దీనిని ఒక పెద్ద ముప్పుగా చెబుతారు. ఎస్-400 దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను ఎదుర్కొంటుంది. దీని రాడార్ 600 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను ట్రాక్ చేస్తుంది. అక్టోబర్ 2018లో భారతదేశం ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థల ఐదు యూనిట్లు కొనుగోలు రష్యాతో ఒప్పందం చేసుకుంది. దీని ఖరీదు %5 బిలియన్లు.

# పాకిస్థాన్‌కు ఆర్థిక సంకెళ్లు?




ఢిల్లీ: పాకిస్తాన్ బెయిల్ ఔట్ ప్యాకేజీపై అంతర్జాతీయ ద్రవ్య నిధి బోర్డు ఆలోచనలో పడింది.. 1.3 బిలియన్ డాలర్ల అప్పు ఇవ్వాలా ? వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకోనుంది. కాసేపట్లో ఐఎంఎఫ్ సమావేశం కానుంది. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ అప్పు ఇవొద్దని భారత్ కోరుతోంది. పాకిస్థాన్‌కు ఎట్టి పరిస్థితుల్లో బెయిల్ అవుట్ ప్యాకేజ్ నిధులు విడుదల చేయవద్దని భారత డిమాండ్ చేస్తోంది. పాకిస్థాన్‌కు నిధులు విడుదల చేస్తే అవి ఉగ్రవాదులకు చేరుతాయని భారత్ స్పష్టం చేసింది. ఉగ్ర స్థావరాలను ఏర్పాటు చేసి భారత్‌పైకి ఎగదోస్తున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకి చేయడమనే లక్ష్యంగా ఇండియా పావులు కదుపుతోంది. మరో వైపు, పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి తీసుకున్న నిధులను దారి మళ్లిస్తున్నట్టు తగిన ఆధారాలను కూడా భారత్ సమర్పించిన సంగతి తెలిసిందే. కాగా, ఆపరేషన్ సిందూర్ దాడిలో హతమైన ఉగ్రవాదులకు పాకిస్థాన్ సైన్యం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించటంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి పనులు ఆ దేశానికి అలవాటుగా మారాయని మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. పాక్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది నాయకత్వంలో ఆ దేశ సైన్యం, పోలీసులు ఉగ్రవాదుల మృతదేహాలకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫొటోలను ప్రదర్శించారు. ఇలాంటి చర్యలతో పాకిస్తాన్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. భారత్ దాడుల్లో సాధారణ పౌరులు మరణించారన్న పాకిస్తాన్ ప్రకటనను ఖండించారు. 'దాడుల్లో నిజంగా సామాన్య పౌరులే మరణిస్తే.. మరి ఈ ఫొటోలో ఉన్నదేమిటి? సామాన్యుల మృతదేహాలను శవపేటికల్లో పెట్టి.. వాటిపై పాకిస్తాన్ జాతీయ జెండాలు కప్పి, అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారా?'అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. తమ దాడుల్లో చనిపోయినవాళ్లంతా ఉగ్రవాదులేనని స్పష్టంచేశారు. 'ఉగ్రవాదంతో మలినమైన చేతులను కడుక్కొనేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్‌లో ఉగ్రవాదులే లేరని ఆ దేశ సమాచార శాఖ మంత్రి ఓ టీవీ చర్చలో ప్రకటించారు. కానీ, ఆ చర్చలోనే ఆయన తన ప్రకటనకు గట్టి సవాలు ఎదుర్కొన్నారు. ఉగ్రవాదానికి పాకిస్తానే కేంద్ర స్థానమని అనేక సందర్భాల్లో నిరూపణ అయ్యింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు భారత్‌తోపాటు అనేక దేశాల వద్ద ఉన్నాయి'అని మిస్రీ పేర్కొన్నారు.

# గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై భారత్ చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లు ఇవే!

జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతూనే ఉంది. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధి చెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గామ్‌లోనూ అమాయకులైన పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై మనం చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిద్దాం..

1. ఆపరేషన్ రిడిల్ (1965 ఇండో-పాక్ యుద్ధం)

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో 1965లో ఆపరేషన్ జిబ్రాల్టర్ అండ్ గ్రాండ్ స్లామ్ అనే కోడ్‌తో పాకిస్తాన్ ప్రారంభించిన దాడికి భారత సైన్యం ప్రతిస్పందనగా ఆపరేషన్ రిడిల్ చేపట్టింది. పాకిస్తాన్ నియంత్రణ రేఖ (%ూాజ%)ని ఉల్లంఘించి జమ్ము కశ్మీర్‌లోకి ప్రవేశించడంతో, భారతదేశం సెప్టెంబర్ 6, 1965న పాకిస్తాన్‌లోని లాహోర్‌తో పాటు కసూర్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ పాకిస్తాన్ సైన్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

2. ఆపరేషన్ అబ్లేజ్ (1965 ఇండో-పాక్ యుద్ధం)

ఆపరేషన్ అబ్లేజ్ కూడా 1965 ఇండో-పాక్ యుద్ధం సందర్భంలోనే జరిగింది. పశ్చిమ సరిహద్దులో రక్షణాత్మక వ్యూహంగా ప్రారంభించిన ఆపరేషన్ అబ్లేజ్, భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దులో, ముఖ్యంగా రాన్ ఆఫ్ కచ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఘర్షణల తర్వాత ఏప్రిల్ 1965లో భారత సైన్యం ముందస్తు సమీకరణ ప్రణాళిక చేపట్టింది. ఇది వెంటనే ప్రత్యక్ష యుద్ధానికి దారితీయకపోయినా, భారతదేశ సంసిద్ధతను ప్రదర్శించింది. 1965 ఆగస్టులో పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమయ్యే ముందు ఈ ఆపరేషన్ సైనిక సంసిద్ధతను పెంచడానికి వేదిక అయింది. ఆపరేషన్ రిడిల్, ఆపరేషన్ అబ్లేజ్ ఈ రెండు ఆపరేషన్లు పాకిస్తాన్‌ను సమర్థవంతంగా వెనక్కి నెట్టడంతో పాటు సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం వహించిన తాష్కెంట్ ఒప్పందానికి దారితీశాయి.

3. ఆపరేషన్ కాక్టస్ లిల్లీ (1971 ఇండో-పాక్ యుద్ధం)

ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ఈ ఆపరేషన్‌ని ది మేఘనా హెలి బ్రిడ్జి లేదా ది క్రాసింగ్ ఆఫ్ ది మేఘనా అని కూడా పిలుస్తారు. ఇది డిసెంబర్ 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో నిర్వహించిన వైమానిక దాడి ఆపరేషన్. మేఘనా నదిని దాటడానికి, అషుగంజ్ భైరబ్ బజార్ దగ్గర పాకిస్తాన్ బలమైన కోటను దాటుకుని ఢాకాకు చేరుకోవడానికి భారత సైన్యం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ కాక్టస్ లిల్లీ నిర్వహించాయి.



4. ఆపరేషన్స్ ట్రైడెంట్ %o% పైథాన్

ఆపరేషన్స్ ట్రైడెంట్ %o% పైథాన్ ఈ రెండు ఆపరేషన్స్ 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాకిస్తాన్ ఓడరేవు నగరం కరాచీపై భారత నావికాదళం ప్రారంభించిన దాడి కార్యకలాపాలు. తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా రంగంలోకి దిగిన భారత్ నౌకాదళం క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

6. ఆపరేషన్ మేఘదూత్ (సియాచిన్ సంఘర్షణ)

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘ్‌దూత్'ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిట్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

7. ఆపరేషన్ విజయ్ (1999 కార్గిల్ వివాదం)

జమ్ము కశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్ సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

8. ఆపరేషన్ సఫేద్ సాగర్ (1999 కార్గిల్ వివాదం)

ఆపరేషన్ సఫేద్ సాగర్ అనేది 1999 కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం పాత్రకు కోడ్‌నేమ్. నియంత్రణ రేఖ వెంబడి కార్గిల్ సెక్టార్‌లోని భారత స్థానాల నుండి పాకిస్తాన్ దళాలను తరిమికొట్టడానికి ఈ ఆపరేషన్‌లో వరుస వైమానిక దాడులు నిర్వహించారు. 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధం తర్వాత ఈ ప్రాంతంలో వైమానిక శక్తిని పెద్ద ఎత్తున ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఫలితంగా కార్గిల్‌లో అన్ని వ్యూహాత్మక స్థావరాలను భారతదేశం విజయవంతంగా తిరిగి పొందింది.

5. అనామక ఆపరేషన్ (2016 సర్జికల్ స్ట్రైక్స్)

2016 సెప్టెంబర్‌లో జమ్ము కశ్మీర్ ఉరిలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

9. ఆపరేషన్ బందర్ (2019 బాలాకోట్ వైమానిక దాడులు)

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

10. ఆపరేషన్ సింధూర్ (2025 పహల్గామ్ దాడికి ప్రతీకారం)

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు. కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

# ఢిల్లీలో హై అలర్ట్.. సెలవులు రద్దు




ఢిల్లీ: భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను ఆ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టం చేసింది. నగరంలో హై అలర్ట్ ప్రకటించి అత్యవసర పరిస్థితులకు సన్నద్ధంలో భాగంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు సెలవులు రద్దు చేసింది. ఢిల్లీ నగరంలోని రద్దీ ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ కనిపించారు. ప్రముఖ సందర్శనా స్థలం ఇండియా గేట్ లోని సి-హెక్సాగాన్ చుట్టూ ఉన్న రహదారిలో జనాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. అయితే, ఈ ప్రాంతంలో సాధారణంగా నిర్వహించే సాధారణ ట్రాఫిక్ నియంత్రణ కసరత్తులో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారికి సెలవులు మంజూరు చేయరాదని కాంపిటెంట్ అథారిటీ ఆదేశించిందని సర్వీసెస్ డిపార్ట్మెంట్ గురువారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల సెలవులను కూడా రద్దు చేసినట్లు అధికారులు ధృవీకరించారు.

## భారత్, పాక్ యుద్ధం.. అమెరికా మద్ధతుపై జెడి వాన్స్ క్లారిటీ



**న్యూఢిల్లీ,:** 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేసింది. ఈ క్రమంలో భారత్, పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, వాన్స్ మాట్లాడుతూ.. నన్ ఆఫ్ అవర్ బిజినెస్ (అది ప్రాథమికంగా మాకు సంబంధించినది కాదు) అని అన్నారు. ఈ రెండు దేశాలను తాము నియంత్రించలేమని జెడి వాన్స్ అన్నారు. ఇరుదేశాలు దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. రెండు అణుశక్తి దేశాల మధ్య ఇలాంటి ఘర్షణలు అందరికీ ఆందోళనకరమేనని అమెరికా ఉపాధ్యక్షుడు అన్నారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలు తగ్గాలని తాము కూడా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. సాధరణ ప్రజలకు నష్టం జరగకుండా చూడాలని తాము కోరుతున్నామని చెప్పారు. ఇండియా, పాకిస్థాన్ యుద్ధంలో అమెరికా కలుగజేసుకోదని క్లారిటీ ఇచ్చారు. తమ సైన్యం ఎవరికి సాయం చేయదని ప్రకటించారు. ఆపై అటు భారత్‌కు గాని పాకిస్థాన్‌కు గాని యుద్ధం ఆపమని చెప్పలేమన్నారు. అలా అని అణ్వాయుధాల ఉపయోగం ఎట్టిపరిస్థితిల్లోనూ జరగదని ఆయన తేల్చి చెప్పారు.

## రెడ్ అలర్ట్‌లో ఉన్న రాజస్థాన్ సరిహద్దు జిల్లాలు



**న్యూఢిల్లీ,:** ఇండియా-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజస్థాన్‌లోని సరిహద్దు జిల్లాలు అత్యంత అప్రమత్తతకు లోనయ్యాయి. గురువారం రాత్రి నుంచి జైసల్మేర్, బికనీర్, శ్రీగంగానగర్ తదితర సరిహద్దు ప్రాంతాల్లో పేలుళ్లు, సైరన్‌లు ప్రజలను తీవ్ర ఆందోళనలోకి నెట్టాయి. జైసల్మేర్‌లో గంటసేపు భారీ శబ్దాలు వినిపించాయి. దీంతో జిల్లా మొత్తం అంధకారంలో మునిగిపోయింది. బాడ్మేడ్ రైల్వే స్టేషన్, జిల్లా కలెక్టరేట్, ప్రధాన మార్కెట్ వంటి ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల్లో సైరన్లు మోగుతూ అలర్ట్ ఇచ్చాయి.


### ఇంట్లోనే ఉండాలని అధికారుల సూచనలు

శ్రీగంగానగర్‌లో అధికారులు ప్రజలను ఇంట్లోనే ఉండాలని, లైట్లు ఆపివేయాలని సూచించారు. పబ్లిక్ ఆందోళన నేపథ్యంలో పోలీసులు అలర్ట్ మోడ్‌లోకి వెళ్లి పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేశారు. ప్రజల రక్షణ కోసం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. బికనీర్ జిల్లాలో పూర్తిగా బ్లాక్‌అవుట్ అమలు చేయగా, జిల్లా మేజిస్ట్రేట్ నమ్రతా వృష్ణి తదుపరి ఆదేశాల వరకు ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు.

### పేలుళ్ల శబ్దాలు, సైరన్‌లతో వణికిపోతున్న ప్రజలు


జోధ్‌పూర్, జైసల్మేర్ నగరాల్లో కూడా పేలుళ్ల శబ్దాలు, సైరన్‌లు వినిపించడంతో ప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ముఖ్యంగా జైసల్మేర్ - పోఖ్రాన్ ప్రాంతాల్లో డ్రోన్ కార్యకలాపాలు సాగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద పాకిస్తాన్ వైపు నుంచి వస్తున్న ముప్పులను దృష్టిలో ఉంచుకుని భారత సరిహద్దు రాష్ట్రాలు పూర్తి అప్రమత్తతతో రక్షణ చర్యలు తీసుకుంటున్నాయి.

## పాకిస్తాన్ దాడిపై భారత ఆర్మీ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,:** పాకిస్తాన్ నిన్న రాత్రి డ్రోన్ దాడులపై భారత ఆర్మీ తీవ్రంగా స్పందించింది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్లు భారత భూభాగంలోకి చొరబాటుకు యత్నించాయని, కొన్ని ప్రాంతాల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత ఆర్మీ స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు సున్నిత ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. పాక్ కుట్రలను ముందుగానే గుర్తించిన భారత భద్రతా బలగాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ఎల్‌ఓసి వెంబడి పాక్ డ్రోన్ల కదలికలను గుర్తించిన వెంటనే వాటిపై పోరాట చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలు డ్రోన్లను నేలమట్టం చేశామని ఇండియన్ ఆర్మీ పేర్కొంది. "పాకిస్తాన్ కుట్రలన్నింటికీ భారత్ తగినదైన, ధీటైన ప్రత్యుత్తరం ఇస్తోంది. సార్వభౌమత్వాన్ని కాపాడడంలో మనకు ఏమాత్రం వెనుకడుగు లేదు. దేశ భద్రత కోసం మేము నిరంతరం సిద్ధంగా ఉన్నాము" అని భారత ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం ఇప్పటికే పాక్‌ను పలుమార్లు హెచ్చరించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవించకుండా ఇలాంటి చర్యలు తీసుకుంటే, దానికి తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజాగా పాక్ చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చ నడుస్తోంది.

# యుద్ధ స్వరం... ఆ ఇద్దరు



'ఆపరేషన్ సిందూర్' ఒక సంచలనమైతే... ప్రెస్‌మీట్‌లో మిలిటరీ బ్రీఫింగ్ చేసిన ఇద్దరు మహిళా సైనికాధికారులు మరో సంచలనం. ఆ ఇద్దరు... చెప్పకనే ఎన్నో చెప్పారు. వారిలో మతాలకతీతమైన జాతీయ సమైక్యత కనిపించింది. ఎలాంటి అవరోధాలనైనా అధిగమించి జయించే మహిళాశక్తి కనిపించింది. ఆపరేషన్‌కు 'సిందూర్' అని పేరు పెట్టడం ప్రతీకాత్మకం. ఐక్యత, మత సామరస్యానికి సంబంధించిన శక్తిమంతమైన సందేశాన్ని తెలియజేసేలా ఇద్దరు మహిళా అధికారులు బ్రీఫింగ్‌కు నేతృత్వం వహించాలి అనే నిర్ణయం కూడా ప్రతీకాత్మకమైనదే. ప్రపంచ ఆసక్తి ఇప్పుడు రెండు పేర్లపై కేంద్రీకృతమైంది. కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్... భారత చరిత్రలో తొలిసారి ఇద్దరు మహిళా అధికారులు భారీ సైనిక చర్యపై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలనే దేశ సంకల్పాన్ని మాత్రమే కాకుండా సాయుధ దళాల్లో పెరుగుతున్న మహిళల బలానికి వారు ప్రతీకలుగా కనిపించారు. 'ఆపరేషన్ సిందూర్' వివరాలను పంచుకోవడానికి నిర్వహించిన విలేకరుల సమావేశానికి కల్నల్ సోఫియా ఖురేషీ, భారత వైమానికి దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ నేతృత్వం వహించిన నేపథ్యంలో వారి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సర్వత్రా మొదలైంది. 'పహల్గామ్‌లో ఇరవై ఆరుమంది ప్రాణాలను బలిగొన్నారు. ఉగ్రవాద బాధితులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ ప్రారంభించాం' అన్నారు సోఫియా ఖురేషీ. పాక్, పాక్ ఆక్రమిత జమ్ము కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని విజయవంతంగా దాడి చేసినట్లు ఆమె తెలియజేశారు. సంక్షోభ పరిస్థితుల్లో సైన్యం, ప్రజల మధ్య కమ్యూనికేషన్‌ను కొనసాగించడంలో ప్రొఫెషనల్ ఆఫీసర్స్ పాత్రను వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్ వివరించారు.

### ఆ ఇల్లు సైనిక శిబిరం

అది ఇల్లు అనడం కంటే... చిన్నపాటి సైనిక శిబిరం అంటే బాగుంటుంది! కొట్ట వచ్చినట్లు కనిపించే మిలిటరీ క్రమశిక్షణ ఒకవైపు...'ఆ యుద్ధంలో ఏం జరిగిందో తెలుసా?''ఒక వీర సైనికుడి గురించి చెబుతాను విను..' ఇలాంటి విశేషాలు మరోవైపు. గుజరాత్‌లోని వడోదరాకు చెందిన ఖురేషిది సైనిక కుటుంబ నేపథ్యం. తాత, తండ్రీ సైన్యంలో పనిచేయడమే తాను సైన్యంలో పనిచేయాలనుకోవడానికి కారణం. బలం. 'మహారాజా షాయాజీరావు యూనివర్సిటీ'లో బయోకెమిస్ట్రీలో పీజీ చేసిన ఖురేషి 1999 లో షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా భారత సైన్యంలో చేరారు.

### చరిత్ర సృష్టించి...

పుణెలో జరిగిన 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18'లో పద్దెనిమిది దేశాల సైనికులు పాల్గొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమంలో భారత సైన్యానికి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు ఖురేషీ. అంతేకాదు.. 'ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18'లో పాల్గొన్న 18 బృందాలలో ఆమె ఏకైక మహిళా కమాండర్.

### గర్వించదగిన కాలం

ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక చర్యల్లో భాగంగా కాంగోలో ఆరేళ్లు పనిచేశారు ఖురేషీ. అక్కడ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణను పర్యవేక్షించారు. ఒకవైపు శాంతిపునరుద్ధరణ ప్రయత్నాలు చేస్తూనే, మరోవైపు సేవాకార్యక్రమాలకుప్రాధాన్యత ఇచ్చేవారు.'ఘర్షణాత్మక ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలు నాకు గర్వకారణం' అంటారు ఖురేషీ. ఖురేషీలోని నాయకత్వ లక్షణాలు, చొరవ, ధైర్యసాహసాలను అప్పటి ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ బిపిన్ రావత్ గుర్తించారు. 'సైన్యంలో పురుష, మహిళా అధికారులు అనే తేడా లేదు. జెండర్‌ప్రాతిపదికన కాకుండా బాధ్యతను భుజాన వేసుకునే సామర్థ్యం, నాయకత్వ లక్షణాల వల్లే ఆమె ఎంపిక జరిగింది' అన్నారు రావత్. భారత పార్లమెంట్ పై ఉగ్రవాదుల దాడి తర్వాత చేపట్టిన 'ఆపరేషన్ పరాక్రమ్'లో ఖురేషీ కీలక పాత్ర పోషించారు. ఆమె ధైర్యసాహసాలకు గాను జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ప్రశంసలు అందుకున్నారు. కుటుంబ నేపథ్యం ఖురేషీకి సైన్యంలో పనిచేయాలనే లక్ష్యాన్ని ఇచ్చింది. విద్యానేపథ్యం విమర్శనాత్మక ఆలోచన దృష్టిని ఇచ్చింది. సమస్య పరిష్కారానికి శాస్త్రీయ దృష్టిని అందించింది.

### ఆకాశ పుత్రిక

ఆకాశంలో కనిపించే విమానాలను చూస్తూ అందరు పిల్లల్లాగే చప్పట్లు కొడుతూ తెగ సంతోషించేది వ్యోమికా సింగ్. ఆ సంతోషానికి లక్ష్యం కూడా తోడైంది. ఆకాశంలో దూసుకు పోవాల్సిందే! 'నేను ఆరవ తరగతిలో ఉన్నప్పుడే పైలట్ కావాలనుకున్నాను. ఆకాశాన్ని సొంతం చేసుకోవాలనుకున్నాను. మా పేర్ల అర్థాల గురించి క్లాసులో మాట్లాడుకుంటున్నప్పుడు వ్యోమిక... నీ పేరుకు అర్థం ఆకాశ పుత్రిక అని అరిచారో ఎవరో. దీంతో పైలట్ కావాలనే కోరిక మరింత బలపడింది' అని ఒక టీవీ షోలో బాల్య జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నారు వ్యోమికా సింగ్.

### ఎన్‌సీసీ పునాదిపై...

ఇంజినీరింగ్ చేస్తున్నప్పుడు ఎన్‌సీసీలో చేరిన వ్యోమికాకు సైనిక క్రమశిక్షణ అలవడింది. భారత వైమానిక దళంలో హెలికాప్టర్ పైలట్‌గా తన కలను నిజం చేసుకున్న వ్యోమిక 2019లో ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబంలో సాయుధ దళాల్లో చేరిన మొదటి వ్యక్తిగా వ్యోమిక గుర్తింపు పొందారు. జమ్మూకశ్మీర్, ఈశాన్యప్రాంతాలతో సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో చేతక్, చీతాలాంటి హెలికాప్టర్‌లు 2,500 గంటలకు పైగా నడిపిన అనుభవం ఆమెకు ఉంది. 2021లో 21,650 అడుగుల ఎత్తులో ఉన్న మణిరంగ్ పర్వతారోహణ యాత్రలో పాల్గొన్నారు. కమాండర్ వ్యోమికా సాహసాన్ని, అంకితభావాన్ని చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌తో సహ సీనియర్ డిఫెన్స్ అధికారులు గుర్తించారు. 2020లో అరుణాచల్‌ప్రదేశ్‌లో కీలక రెస్క్యూ ఆపరేషన్‌కు నేతృత్వం వహించి, విపత్కర పరిస్థితుల్లో ఉన్న పౌరులను సురక్షితప్రాంతాలకు తరలించారు. ఈశాన్య భారతంలో వరద సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొన్నారు. విపత్కర పరిస్థితులు ఎదురైనా చెరగని చిరునవ్వు ఆమె సొంతం. ప్రకృతి కల్లోలాలకు వెరవకుండా బాధితులకు అండగా ఉండడం ఆమె నైజం.

### ఆ ఇద్దరు... ది స్ట్రెంత్ ఆఫ్ ఇండియా

కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. వివిధ పార్టీల నేతలు వీరిని అభినందించారు. 'ఇది కేవలం బ్రీఫింగ్ మాత్రమే కాదు. సాహసోపేతమైన ప్రకటన. ప్రతి యుద్ధంలో, ప్రతి మిషన్‌లోనూ మహిళలు ముందుండి నడిపిస్తారు' అని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ట్వీట్ చేశారు. 'విలేకరుల సమావేశంలో ఎవరు ఉన్నారో గుర్తుంచుకోండి. వారు... ఇండియన్ ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషీ, వైమానికి దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. భుజం భుజం కలిపి ఒకే జెండాను మోస్తున్నారు. ఇది భారతదేశం. ఎప్పుడూ ఇలాగే ఉంటుంది. ఐక్యత, శాంతి ముందు విద్వేషానికి మాటలు ఉండవు' అని యాక్టివిస్ట్, రైటర్ గుర్మెహర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# సుదర్శన చక్రమే రక్ష

## దాయాది దాడులను తుత్తునియలు చేసిన గగనతల రక్షణ వ్యవస్థ
## పాక్ క్షిపణులు, డ్రోన్లను గాల్లోనే పేల్చేసిన అధునాతన ఆయుధ వ్యవస్థ


పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముష్కరమూకల శిబిరాలు, స్థావరాలను భారత సాయుధబలగాలు నేలమట్టం చేయడంతో వెర్రెక్కిపోయి పాకిస్తాన్ ప్రయోగించిన క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థ 'సుదర్శన చక్ర' అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంది. రక్షణ చట్రంగా యావత్ భారతగగనతలాన్ని శత్రు దుర్భేద్యంగా మార్చేసింది. పాక్ మిస్సైళ్లను క్షణాల్లో పేల్చేసి దాని వైమానిక బలగాలను అయోమయానికి గురిచేసిన ఎస్%-%400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ 'సుదర్శన చక్ర' గురించే ఇప్పుడు అంతటా చర్చ మొదలైంది. విభిన్నమైన రాడార్లు, క్షిపణుల సమన్వయంతో పనిచేసి ప్రత్యర్థుల ఫైటర్ జెట్స్, రాకెట్లు, మానవ రహిత విమానాలను కూల్చేసే వ్యవస్థగా ప్రపంచంలోనే గొప్ప ఆయుధ వ్యవస్థగా పేరొందింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వివిధ రకాల ఆయుధాలను సమ్మిళితం చేసిన సమష్టి ఆయుధ వ్యవస్థ ఇది. శత్రు క్షిపణులు కనీసం నేలనైనా తాకకుండా మార్గమధ్యంలోనే ముక్కలుచెక్కలు చేసేస్తున్న ఈ సుదర్శన చక్ర విశేషాలు ఓసారి చూద్దాం...

### ఏమిటీ చక్ర?

రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు భారత బలగాలు 'సుదర్శన చక్ర' అని నామకరణం చేశాయి. పురాణాలు, ఇతిహాసాల ప్రకారం విష్ణుమూర్తి సుదర్శన చక్రం మహాశక్తివంతం. ఒకసారి ప్రయోగిస్తే శత్రుసంహారం జరగాల్సిందే. సుదర్శన చక్రం అమేయ శక్తికి, విజయానికి, అసాధారణ వేగానికి, శత్రు వినాశకానికి మారుపేరు. అందుకే ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థకు ఈ పేరు పెట్టారు. శత్రుసైన్యం నుంచి దూసుకొస్తున్న క్షిపణులను 'సుదర్శన చక్ర'లోని క్షిపణులు విజయవంతంగా అడ్డుకుంటాయి. మార్గమధ్యంలోనే పేల్చేస్తాయి. ఒకేసారి వేర్వేరు ప్రాంతాలపై రక్షణచట్రంగా నిఘా పెట్టడం 'సుదర్శన చక్ర' ప్రత్యేకత.

### వాయుసేనతో అనుసంధానం

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వారి కమాండ్ అండ్ కంట్రోల్ నెట్‌వర్క్‌తో ఈ వ్యవస్థ అనుసంధానమై ఉంటుంది. ఒక చోట నిలిపి ఉంచిన ఈ వ్యవస్థలో రెండు ఆయుధసహిత వాహనాలు(బ్యాటరీలు) ఉంటాయి. ఒక్కో దాంట్లో ఆరు లాంచర్లు ఉంటాయి. వీటితోపాటు అధునాతన రాడార్ వ్యవస్థ, కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఒక్కో వాహనం నుంచి గరిష్ఠంగా 128 క్షిపణులను ప్రయోగించవచ్చు. ఇలాంటి పెద్ద వ్యవస్థలను ఐదింటిని ఇప్పటికే రష్యా నుంచి కొనుగోలు చేసి సరిహద్దుల వెంట అత్యంత వ్యూహాత్మక ప్రదేశాల్లో భారత్ సంస్థించేసింది. ఈ వ్యవస్థలే బుధవారం అర్ధరాత్రి దాటాక పాకిస్తాన్ నుంచి దూసుకొచ్చిన పలు రకాల క్షిపణులు, డ్రోన్లను నేలకూల్చాయి. సుదర్శన చక్ర లాంఛర్ వాహనాలను ఎప్పటికప్పుడు అవసరమైన చోటుకు సులభంగా తరలించవచ్చు. వీటి జాడను శత్రు దేశాల రాడార్‌లు అస్సలు కనిపెట్టలేవు.




### అన్ని రకాలుగా రక్షణ

శత్రు దేశాల స్టెల్త్ విమానాలు, యుద్ధ విమానాలు, ఆత్మాహుతి డ్రోన్లు, క్రూజ్, బాలిస్టిక్ క్షిపణుల రాకను గగనతలంలో ఉండగానే ఈ సుదర్శన చక్ర వ్యవస్థ పసిగడుతుంది. ఆ క్షిపణులు, డ్రోన్లు ఏ మార్గంలో వస్తున్నాయి? ఎంత వేగంతో వస్తున్నాయి? ఒకేసారి ఎన్ని వస్తున్నాయి? ఏఏ ప్రాంతాలపై పడొచ్చు? అనే వివరాలను కొన్ని సెకన్ల వ్యవధిలోనే ఇవి అత్యంత ఖచ్చితత్వంతో అంచనావేయగలవు. వెంటనే వాయుసేన అధికారులు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా లాంఛర్‌ల నుంచి క్షిపణులను ఈ వ్యవస్థ ప్రయోగిస్తుంది. ఈ క్షిపణులు శత్రు ఆయుధాలను గాల్లోనే తుత్తునియలు చేస్తాయి. ఒకే దిశ నుంచి వచ్చే శత్రు క్షిపణులను మాత్రమే కాదు వేర్వేరు దిశల నుంచి దూసుకొచ్చే క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులను ఈ వ్యవస్థ ఒకేసారి పసిగట్టి ఒకేసారి వాటిని నిలువరించేందుకు ఎక్కువ సంఖ్యలో క్షిపణులను భిన్న దిశల్లో ప్రయోగించగలదు.

### ఎక్కడ మోహరించారు?

పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న రాష్ట్రాల్లో ఈ ఆయుధ వ్యవస్థను భారత్ మోహరించింది. నాలుగు 'సుదర్శన చక్ర' వ్యవస్థలను భారత్ మోహరించింది. వందల కిలోమీటర్ల విస్తీర్ణంపై కేవలం ఒక్క స్క్వాడ్రాన్ నిఘా పెట్టగలదు. జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల గగనతల నిఘాపై ఒకటి, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలపై మరోటి మోహరించినట్లు తెలుస్తోంది. చైనా సైతం తరచూ కయ్యానికి కాలు దువ్వుతున్న నేపథ్యంలో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల్లోనూ సుదర్శన చక్రను సిద్ధంగా ఉంచినట్లు రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ఏకంగా 600 కిలోమీటర్ల దూరం నుంచి దూసుకొచ్చే శత్రు క్షిపణులను ఇది ముందే పసిగట్టగలదు. వెంటనే ప్రయాణం మొదలెట్టి గరిష్ఠంగా 450 కిలోమీటర్ల దూరంలోనే వాటిని నేలకూల్చగలదు. ఒకేసారి భిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యంత వేగంగా, చాకచక్యంగా పని పూర్తిచేయగలదు. తికమకపెట్టే శత్రుదేశాల 'ఏమార్చే' వ్యవస్థలు ఈ సుదర్శన చక్రను మభ్యపెట్టలేవు. గగనతలంపై 360 డిగ్రీల కోణంలో ఇది నిఘా పెట్టగలదు. తన కనుసన్నల్లోకి ఏ చిన్నపాటి వస్తువు ఆకాశంలోకి ప్రవేశించినా దాని పరిమాణం, పథాన్ని పసిగట్టి వెంటనే క్షిపణిని ప్రయోగించి ధ్వంసంచేయగలదు. ప్రపంచంలోని అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థల్లో ఇదీ ఒకటి.

### సుదూరాలు సురక్షితం

జామింగ్ వంటి వ్యతిరేక వ్యూహాలను తట్టుకోగలదు. ఒకేసారి బహుళ లక్ష్యాలను ఎంచుకుని పనిచేస్తుంది. అత్యంత సుదూరాలు, సువిశాల ప్రాంతాలకు రక్షణగా నిలుస్తుంది. గగనతల లక్ష్యాలను కేవలం భూతలం మీద నుంచే గురిపెట్టి ఛేదించగలదు. ముఖ్యంగా దీర్ఘశ్రేణి అస్త్రాలను నిర్వీర్యంచేయగలదు. రష్యా నుంచి కొనుగోలు తర్వాత వీటి రాకతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైంది.

# గాల్లో దీపం పాక్ గగనతలం

## భారత క్షిపణుల రాకను పసిగట్టలేకపోయిన పాక్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు
## చైనా తయారీ ఆయుధ వ్యవస్థలపై పూర్తిగా ఆధారపడిన పాక్
## తరచూ మొరాయిస్తూ, రిపేర్లమయమైన వ్యవస్థ

పాకిస్తాన్‌పై ప్రళయ భీకరంగా భారత వైమానిక బలగాలు దాడి చేస్తుంటే ఆ దేశ రక్షణ వ్యవస్థ చేష్టలుడిగి చూసిందన్న వార్త నేపథ్యంలో అసలు ఈ ధూర్తదేశ గగనతలానికి రక్షణ ఉందా? ఉంటే ఎలాంటి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను పాకిస్తాన్ మోహరించిందనే సందేహాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. శతఘ్నులు, యుద్ధ విమానాలు మొదలు జలాంతర్గాములదాకా చాలా రకాల ఆ యుధాలపై పాకిస్తాన్ చైనా మీదనే ఆధారపడు తోంది. గగనతల రక్షణ వ్యవస్థలను సైతం చైనా నుంచే కొనుగోలు చేసింది. పాకిస్తాన్ మోహరించిన హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-16 గగనతల రక్షణ వ్యవస్థలను భారత్ నాశనంచేసింది. ము ఖ్యంగా లాహోర్, సియాల్‌కోట్‌లలో మోహరించిన హెచ్‌క్యూ-9పీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను భారత వైమానిక దళాలు ధ్వంసంచేశాయి. చైనా తన కోసం తయారుచేసుకున్న హెచ్‌క్యూ-9 రకం వ్యవస్థను పాకిస్తాన్ కోసం కాస్త మార్పులు చేర్పులుచేసి ఆ దేశానికి అమ్మేసింది. "రష్యా తయారుచేసిన ఎస్-300 మిస్సైల్ వ్యవస్థను చైనా తయారీ హెచ్‌క్యూ-9 క్షిపణి వ్యవస్థ పోలి ఉంటుంది. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్సుపై భారత క్షిపణులు విరుచుకుపడుతున్నా పాకిస్తాన్ గగనతల రక్షణవ్యవస్థలు ఏమాత్రం పసిగట్టలేక పోయాయి. ఇది పూర్తిగా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ వైఫల్యాన్ని అద్దంపడుతోంది" అని యుద్ధరంగ నిపుణుడు సందీప్ ఉన్నిథాన్ చెప్పారు. " దూసుకొస్తున్న శత్రుదేశాల క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లను ముందుగా కనిపెట్టాల్సిన గురుతర, కీలక బాధ్యత ఈ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలదే. రక్షణ, వైమానిక స్థావరాల రక్షణకు ఇదే ప్రాణం. అలాంటి వ్యవస్థలే విఫలమైన నేపథ్యంలో త్వరలో భారత్ జరపబోయే దాడులను అడ్డుకునే వ్యవస్థ ఇక లాహోర్, సియాల్‌కోట్ వంటి చోట్ల లేదనే చెప్పాలి" అని ఉన్నిథాన్ వ్యాఖ్యానించారు.

### అంతా మేకపోతు గాంభీర్యం



భారత్ దాడి చేస్తే ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని పాకిస్తాన్ గతంలోనే ప్రకటించింది. తమ వైమానిక, క్షిపణి విధ్వంసక వ్యవస్థలను వ్యూహాత్మక ప్రాంతాల్లో మోహరించామని, ఎలాంటి దాడినైనా ఎదుర్కొనే సత్తా తమకు ఉందని ఇన్నాళ్లూ పాకిస్తాన్ చేసిన భీష్మ ప్రతిజ్ఞలన్నీ కేవలం మేకపోతు గాంభీర్యమని బుధవారం నాటి భారతదాడితో తేలిపోయింది. అరగంటలోపు రెండు డజన్లకుపైగా క్షిపణులతో భారత్ విరుచుకుపడుతుంటే వాటిని పాక్ గగనతల వ్యవస్థలు అడ్డుకోలేకపోయాయి. మూడేళ్ల క్రితం అత్యాధునిక బ్రహ్మోస్‌కు సంబంధించిన డమ్మీ క్షిపణి పొరపాటున పాకిస్తాన్ గగనతలంలోకి దూసుకెళ్లినప్పుడు కూడా పాక్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ దానిని కూల్చలేకపోయాయి. అటుగా మన క్షిపణి వెళ్లిన విషయాన్ని మొదట స్వయంగా భారతే ప్రకటించింది. ఇప్పుడు లాహోర్, సియాల్‌కోట్‌లోనూ ఇదే వైఫల్యం పునరావృతమైంది. 2019లో భారత వైమానిక దాడులు చేసిన బాలాకోట్‌లో ముష్కరుల స్థావరాలను నేలమట్టంచేసింది. ఆరోజు సైతం భారత గగనతల సంచారాన్ని పాక్ గగనతల వ్యవస్థలు ఏమాత్రం కనిపెట్టలేకపోయాయి.

### వేధిస్తున్న సాంకేతిక సమస్యలు

చైనా తయారీ రక్షణ వ్యవస్థలు తరచూ మొరాయి స్తుండటం, రిపేర్లమయం కావడం పాకిస్తాన్‌కు పెద్ద సమస్యగా తయారైంది. పాకిస్తాన్ తన రక్షణవ్యవ స్థలకు భారీగా నిధులను కేటాయించలేకపో వడమూ ఇందుకు ప్రధాన కారణం. ఉన్న ఆయ్యు దాలతోనే ఎలాగోలా పాక్ సాయుధబలగాలు నెట్టుకొస్తున్నట్లు తెలుస్తోంది. గగనతల రక్షణ వ్యవ స్థలను వాస్తవానికి ఎప్పటికప్పుడు ఆధునీకరించుకోవాలి. ఇప్పటికే పేదరికం, ద్రవ్యోల్బణం, అప్పులతో కుదేలైన పాకిస్తాన్‌కు ఎప్పటికప్పుడు కొత్త వ్యవస్థను కొనే ఆర్థిక దమ్ము లేదు. ఇవన్నీ కలిసి ఇప్పుడు దాని గగనతల రక్షణ వ్యవస్థను మరింత నిర్వీర్యం చేస్తున్నాయి.

### పాకిస్తాన్ వద్ద ఉన్న వ్యవస్థలేంటి?

హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-9బీఈ, ఎఫ్ డీ-2000, హెచ్‌క్యూ-16ఎఫ్ఈ గగనతల రక్షణ వ్యవస్థలపై పాక్ ఆధారపడుతోంది. వీటితోపాటే పాతతరం ఎల్‌వై-80, ఎఫ్ఎం-90 రకాలూ ఎంతోకొంత పాక్‌కు సాయపడుతున్నాయి. 40 కిలోమీటర్ల స్థాయిలో లక్ష్యాలను ఛేదించడానికి ఎల్‌వై-80ను పాక్ వాడుతోంది. మే 7వ తేదీ అర్ధరాత్రి దాటాక భారత్ చేసిన దాడిలో హెచ్‌క్యూ-16 వ్యవస్థ నాశనమైంది. చైనా నుంచి 2021లో హెచ్‌క్యూ-9పీ దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థను దిగుమతి చేసుకుంది. తమ గగనతలంలోకి వచ్చిన శత్రు క్షిపణులను 125 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి నేలమట్టంచేయగలదు. యుద్ధ విమానాలనూ అడ్డుకోగలదు.




# సౌతాఫ్రికా ఆల్ ఫార్మాట్ కోచ్‌గా షుక్రి కాన్రాడ్



సౌతాఫ్రికా సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు ఆల్ ఫార్మాట్ హెడ్ కోచ్‌గా షుక్రి కాన్రాడ్ నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని క్రికెట్ సౌతాఫ్రికా (మే 9) ప్రకటించింది. కాన్రాడ్ 2023 నుంచి సౌతాఫ్రికా టెస్ట్ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. తాజాగా అతనికి పరిమిత ఓవర్ల ఫార్మాట్ల పగ్గాలు కూడా అప్పజెప్పారు. ఏప్రిల్ వరకు సౌతాఫ్రికా పరిమిత ఓవర్ల జట్లకు హెడ్ కోచ్‌గా రాబ్ వాల్టర్ ఉండేవాడు. వాల్టర్ తన పదవీకాలం ముగియడంతో రాజీనామా చేశాడు. ఆల్ ఫార్మాట్ హెడ్ కోచ్‌గా కాన్రాడ్ 2027 వన్డే వరల్డ్‌కప్ వరకు కొనసాగుతాడు. ఆ ఏడాది వరల్డ్‌కప్‌కు సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమివ్వనున్నాయి. కాన్రాడ్ ఆధ్వర్యంలో సౌతాఫ్రికా టెస్ట్ జట్టు ఈ దఫా (2023-25) డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. వచ్చే నెలలో లార్డ్స్‌లో జరుగబోయే ఫైనల్లో సౌతాఫ్రికా ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

ఆల్ ఫార్మాట్ కోచ్‌గా నియమితుడు కావడంపై కాన్రాడ్ సంతోషం వ్యక్తం చేశాడు. 58 ఏళ్ల కాన్రాడ్ సౌతాఫ్రికా జాతీయ జట్టు తరఫున ఎలాంటి మ్యాచ్‌లు ఆడనప్పటికీ.. కోచింగ్‌లో అతనికి మంచి అనుభవం ఉంది. కాన్రాడ్ దేశవాలీ క్రికెట్‌లో వెస్ట్రన్ ప్రావిన్స్‌కు ఆడేవాడు. 1985-91 మధ్య కాలంలో అతను 9 మ్యాచ్‌లు ఆడి 324 పరుగులు, 13 వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం చాలా మంది సౌతాఫ్రికా ఆటగాళ్లు ఐపీఎల్ కోసం భారత్‌లో ఉన్నారు. అయితే క్యాష్ రిచ్ లీగ్ రద్దు కావడంతో (భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా) అంతా స్వదేశానికి తిరుగు ముఖం పట్టారు.

# ఐపీఎల్ 2025 నిరవధిక వాయిదా.. అధికారిక ప్రకటన



భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 నిరవధికంగా వాయిదా పడింది. ఈ మేరకు బీసీసీఐ ఇవాళ (మే 9) అధికారిక ప్రకటన విడుదల చేసింది. వేదిక, తదుపరి షెడ్యూల్ వివరాలు త్వరలో వెల్లడిస్తామని బీసీసీఐ పేర్కొంది. యుద్ధ పరిస్థితుల్లో లీగ్ నిర్వహించలేమని బీసీసీఐ చెప్పింది. దేశ రక్షణ, ఆటగాళ్ల భద్రతే తమ ప్రాధాన్యత అని బోర్డు ఉన్నతాధికారి వివరించారు.

ఉద్రిక్తతల కారణంగా పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ రద్దు

నిన్న (మే 8) ధర్మశాల వేదికగా పంజాబ్-ఢిల్లీ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ రద్దైంది. షెడ్యూల్ ప్రకారం ప్రారంభమైన మ్యాచ్‌ను బ్లాక్ అవుట్ ప్రకటించడంతో అత్యవసరంగా రద్దు చేశారు. తొలుత ఫ్లడ్ లైట్ల సమస్య కారణంగా మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఐపీఎల్ వర్గాలు.. ఆతర్వాత అసలు విషయాన్ని వెల్లడించాయి. పాక? దాడులను తెగబడే అవకాశాలు ఉండటంతో ముందు జాగ్రత్త చర్యగా మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు ఐపీఎల్ చీఫ్ అరుణ్ ధుమాల్ ప్రకటించాడు.మ్యాచ్ రద్దు ప్రకటన వచ్చిన వెంటనే ఆటగాళ్లంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని స్టేడియాన్ని వీడారు. ఆటగాళ్లతో పాటు ఇరు జట్ల బృందాలను హుటాహుటిన ప్రత్యేక ట్రయిన్ ద్వారా పఠాన్‌కోట్ గుండా ఢిల్లీకి తరలించారు. మ్యాచ్ ఆగిపోయే సమయానికి తొలుత బ్యాటింగ్ చేస్తున్న పంజాబ్ స్కోర్ 122/1గా (10.1 ఓవర్లలో) ఉండింది. పంజాబ్ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య (34 బంతుల్లో 70బీ 5 ఫోర్లు, 6 సిక్సర్లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (28 బంతుల్లో 50 నాటౌట్‌బీ 7 ఫోర్లు) భారీ షాట్లతో విధ్వంసం సృష్టించారు.

### ఏం జరిగిందంటే..?

ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడి 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటన తర్వాత కొద్ది రోజుల కామ్‌గా ఉన్న భారత్.. ఈ మంగళవారం? అర్ధరాత్రి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ పేరిట సాగిన ఈ ప్రతి దాడిలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడింది. రాకెట్లు, మిస్సైళ్లతో జనావాసాలను టార్గెట్ చేసింది. పాక్ దుశ్చర్యకు భారత్ సైతం ధీటుగా బదులిస్తోంది. భారత బలగాలు పాక్ మిస్సైల్లను గాల్లోనే పేల్చేస్తున్నాయి. సమాంతరంగా పాక్‌లోని కీలక నగరాలపై డ్రోన్లతో విరుచుకుపడుతున్నాయి. ఇప్పటికే భారత బలగాలు పాక్‌ను కోలుకోలేని దెబ్బతీశాయి. అయినా పాక్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ.. కాల్పులకు పాల్పడుతూనే ఉంది.

# పాక్ ఎప్పటికీ మరిచిపోలేని సమాధానం ఇస్తాం..

బ్యాట్ పట్టుకుని గ్రౌండ్‌లోకి దిగాడంటే.. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించే టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూరు.. సమయానుకూలంగా ట్వీట్లు చేస్తూ.. కొన్ని సార్లు నవ్వులు పూయిస్తారు.. ఆలోచింపజేస్తారు.. సూచనలు, సలహాలు.. ఇలా ఎన్నో ఉంటాయి.. అయితే, భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగే ఇచ్చాడు ఈ టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్.. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పాక్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు వీరేంద్ర సెహ్వాగ్.. పాక్ యుద్ధం కోరుకుంది.. దానికి భారత్ సరైన గుణపాఠం చెబుతుందని పేర్కొన్నాడు.. 'ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు పాకిస్తాన్ మౌనంగా ఉండాలి.. కానీ, ఆ అవకాశాన్ని వదులుకొని యుద్ధం కోరుకుంటుంది.. ఉగ్రవాదుల ఆస్తులను రక్షించడమే కాదు.. వారి గురించి ఎక్కువగా మాట్లాడటం చేశారు.. దానికి భారత భద్రతా దళాలు తప్పకుండా సరైన సమాధానం ఇస్తుంది.. పాకిస్తాన్ ఎప్పటికీ మరిచిపోలేని రీతిలో ఉంటుంది' అంటూ ట్వీట్ చేశారు వీరేంద్ర సెహ్వాగ్.. కాగా, పహల్గామ్ ఉగ్రదాడితో రగిలిపోయిన భారత్.. ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయగా.. పాక్ మాత్రం భారత్‌పై దాడికి దిగడం మొదలుపెట్టింది.. రెచ్చగొట్టేలా క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను రంగంలోకి దించింది.. అయితే, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్న భారత ఆర్మీ.. వాటన్నింటినీ తిప్పికొడుతోన్న విషయం విదితమే..




# యూ టర్న్ తీసుకున్న యశస్వి జైస్వాల్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ మనసు మార్చుకున్నాడు. దేశవాలీ క్రికెట్‌లో గోవాకు ఆడాలనుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నాడు. జైస్వాల్ కొద్ది రోజుల కిందట ముంబై నుంచి గోవాకు వలస వెళ్లాలని (దేశవాలీ క్రికెట్) నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా అతను ముంబై క్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడి తెచ్చి మరీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) పొందాడు. తాజాగా ఈ విషయంలో జైస్వాల్ యూ టర్న్ తీసుకున్నాడు. తిరిగి తాను ముంబైకే ఆడాలని నిర్ణయించుకున్నట్లు ఎంసీఏకు ఈ-మెయిల్ ద్వారా సందేశాన్ని పంపాడు. వారు జారీ చేసిన ఎన్‌వోసీని వెనక్కు తీసుకోవాలని కోరాడు. గోవాకు వలస వెళ్లాలనుకున్న తన ప్రణాళికను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపాడు.

ఈ దేశవాలీ సీజన్‌లో సెలెక్షన్‌కు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశాడు. ఎంసీఏ తిరిగి తనను ముంబైకి ఆడేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశాడు. ఎంసీఏ ఇచ్చిన ఎన్‌వోసీని బీసీసీఐకి కానీ గోవా క్రికెట్ అసోసియేషన్‌కు కాని సమర్పించలేదని తెలిపాడు. కాగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో పుట్టిన జైస్వాల్.. ముంబై తరఫున దేశవాలీ క్రికెట్ ఆడి టీమిండియాలో, ఐపీఎల్‌లో చోటు దక్కించుకున్నాడు. వ్యక్తిగత కారణాల చేత తనకు జీవితాన్ని ఇచ్చిన ముంబై క్రికెట్ అసోసియేషన్‌నే వదిలి వెళ్లాలనుకున్న జైస్వాల్ ఎందుకో తిరిగి మనసు మార్చుకున్నాడు. వాస్తవానికి గోవా క్రికెట్ అసోసియేషన్ జైస్వాల్‌కు కెప్టెన్సీ ఆశ చూపి తమవైపు మళ్లేలా చేసుకుంది. అయితే ఏమైందో ఏమో తెలీదు కానీ, అతను తిరిగి పాత జట్టు ముంబైకే ఆడాలనుకుం?టున్నాడు. జైస్వాల్‌కు ముంబై తరఫున ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఆ జట్టు తరఫున ఫార్మాట్లకతీతంగా విశేషంగా రాణించాడు. 2018-19 రంజీ సీజన్‌లో తొలిసారి ముంబైకు ప్రాతినిథ్యం? వహించిన జైస్వాల్.. అతి తక్కువ వ్యవధిలో చాలా పాపులర్ అయ్యాడు. ముంబై తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 60కి పైగా సగటుతో 13 సెంచరీలు, 12 అర్ధ సెంచరీల సాయంతో 3712 పరుగులు చేశాడు. ఇందులో డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి. 2019-20 సీజన్‌లో ముంబై తరఫున లిస్ట్-ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన జైస్వాల్.. విజయ్ హజారే ట్రోఫీలో జరిగిన ఓ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేశాడు. ఈ ప్రదర్శన కారణంగానే జైస్వాల్‌కు ఐపీఎల్ ఛాన్స్ దక్కింది. 2020 సీజన్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జైస్వాల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత వెనుతిరిగి చూసుకోని జైస్వాల్ ఫార్మాట్లకతీతంగా దేశవాలీ క్రికెట్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో చెలరేగిపోతున్నాడు.

# రోహిత్ రిటైర్.. ఆ నలుగురిలో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ ఎవరు?



మూడేళ్లకు పైగా సాగిన టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్సీని వదులుకుంటూ రిటైర్మెంట్ ప్రకటించేశాడు రోహిత్ శర్మ. మరి అతడి స్థానంలో కెప్టెన్ ఎవరు? సీనియర్ విరాట్ కోహ్లి మళ్లీ పగ్గాలు చేపట్టడు.. శ్రేయస్ అయ్యర్ కు మంచి పేరే ఉన్నప్పటికీ ప్రస్తుతం అతడు టెస్టు జట్టులో లేడు. మేటి పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు గాయాల బెడద ఉంది.. బ్యాటర్ కేఎల్ రాహుల్ పదేళ్లుగా జట్టులో ఉంటున్నా తనదైన ముద్ర వేయలేకపోయాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ ఇటీవల దారుణంగా విఫలం అవుతున్నాడు. పైగా ఇతడి షాట్ సెలక్షన్ పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. కోహ్లి తప్ప పైన పేర్కొన్న వారి నుంచే టెస్టులకు కొత్త కెప్టెన్ ను ప్రకటించాల్సి ఉంది. ఇంగ్లండ్ తో నెల రోజుల్లో ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ మొదలుకానుంది. అంటే.. ఐపీఎల్ ముగిసీ ముగియగానే ఇంగ్లండ్ బయల్దేరాల్సి ఉంటుంది. దీంతో తక్షణమే కెప్టెన్ ప్రకటన చేయాలి. క్రికెట్ పండితుల అంచనా ప్రకారం చూస్తే ప్రస్తుతం యువ ఓపెనర్ శుబ్ మన్ గిల్ కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ ను గిల్ అద్భుతంగా నడిపిస్తున్నాడు. స్వయంగా రాణిస్తూ దాదాపు ప్లేఆఫ్స్ చేర్చేశాడు. 25 ఏళ్ల కుర్రాడు కాబట్టి గిల్ కే టెస్టు కెప్టెన్సీ దక్కొచ్చు. వన్డే ఫార్మాట్ లో జరిగిన ఇటీవలి చాంపియన్స్ ట్రోఫీలోనూ గిల్ వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు. అంతకుముందు జింబాబ్వే టూర్ లో టి20లకు కెప్టెన్సీ కూడా చేశాడు. ఐపీఎల్ ప్రదర్శననూ చూశారు కాబట్టి గిల్ కు టెస్ట్ కెప్టెన్సీ దక్కినట్లే. వాస్తవానికి రోహిత్ స్థానంలో మరో యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరు మొన్నటివరకు టెస్టు కెప్టెన్సీకి వినిపించింది. అయితే, జైశ్వాల్ పై ఇంకా నమ్మకం కుదరలేదు. ఆస్ట్రేలియాలో డిసెంబరు-జనవరిలో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో మొదటి టెస్టులో గెలిపించి, ఐదో టెస్టులో కెప్టెన్సీ చేసిన (గాయంతో వైదొలగాడు) పేసర్ బుమ్రాను కెప్టెన్ చేయొచ్చు కానీ, అతడికి గాయాల సమస్య ఉంది. శ్రేయస్ అయ్యర్ తిరిగొస్తే కేఎల్ రాహుల్ కు టెస్టు జట్టులో చోటే కచ్చితం అని చెప్పలేం. రాహుల్ ను జట్టులో ఉంచాలంటే పంత్ ను తప్పించాలి. టెస్టుల్లో పంత్ వైపే సెలక్టర్లు మొగ్గుచూపుతారు. ఓ పోల్ ప్రకారం బుమ్రా (29.63 శాతం) టెస్టు కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. రాహుల్ (27.78), గిల్ (28.79) చాలా దగ్గరగా ఉన్నారు. పంత్ (4.63) దగ్గరలో కూడా లేడు. పంత్ కంటే వీళ్లెవరూ కాదు (9.26) అనే అభిప్రాయానికే ఎక్కువ ఓట్లు రావడం గమనార్హం. సెలక్టర్ల అభిప్రాయం ప్రకారం కచ్చితంగా గిల్ కే టెస్టు కెప్టెన్సీ దక్కుతుందని తెలుస్తోంది.




# ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండండి.. నకిలీ వార్తలను వ్యాప్తి చేయకండి..!



భారత్-పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలలో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా, భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరిట పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా జమ్మూ కశ్మీర్ తో పాటు ఇతర ప్రాంతాలపై దాడి చేయడానికి ప్రయత్నించింది. కానీ, భారత భద్రతా దళాలు ఆ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. ఆ తర్వాత భారత్ మళ్లీ పాక్‌పై సమాధానాత్మక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. అయితే, వీటిలో చాలావరకు వీడియోలు నకిలీవని %ూ×% సాంకేతికత ద్వారా తయారైనవని ఫ్యాక్ట్ చెకర్లు వెల్లడిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో భారత వన్డే క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ భారత సాయుధ దళాలపై తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నౌకాదళానికి తన మద్దతును తెలియజేశారు. ప్రతి క్షణం, ప్రతి నిర్ణయం తీసుకునేటప్పుడు మన భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం పట్ల నాకు గర్వంగా ఉంటుంది. మన యోధులు దేశ గౌరవాన్ని కాపాడేందుకు నిలబడి ఉన్నారని రోహిత్ శర్మ తెలిపారు. అంతేగాక, భారత ప్రజలందరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలనీ, ఫేక్ న్యూస్‌ను నమ్మకూడదనీ, దానిని పంచుకోకూడదనీ తెలిపారు. అలాగే ప్రతీ భారతీయుడు బాధ్యతగా ఉండాలి. ఏదైనా అప్రమత్తత లేకుండా నమ్మే ఫేక్ న్యూస్ వల్ల అనవసర భయం, అపోహలు వ్యాపిస్తాయని తెలిపారు. అందరూ సురక్షితంగా ఉండండి అంటూ రోహిత్ శర్మ తన ఖాతాలో తెలిపాడు. ఇక తాజాగా రోహిత్ శర్మ టెస్టుల నుండి రిటైర్ అవుతున్నట్లు తెలిపిన విషయం తెలిపిందే.

# కంగన ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



నేషనల్ అవార్డు విన్నర్ కంగనా రనౌత్ టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఎన్నో సినిమాలతో నటిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న కంగనా నుంచి రీసెంట్ గా ఆడియన్స్ ను ఇంప్రెస్ చేసే సినిమాలేవీ రాలేదు. ఎమర్జెన్సీ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమా చేస్తే ఆ సినిమా కంగనా ఆశలపై నీళ్లు చల్లింది. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా ఈ సినిమాలో కంగనా కనిపించింది. ఈ సినిమాలో కంగనా నటనకు మంచి ప్రశంసలు వచ్చినప్పటికీ సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఆ సినిమా తర్వాత కంగన నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే ఇప్పుడు కంగన ఓ హాలీవుడ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. బ్లెస్డ్ బి ది ఈవిల్ అనే హాలీవుడ్ సినిమాలో కంగన ఛాన్స్ అందుకున్నట్టు సమాచారం. హార్రర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కంగన టైలర్ పోజీ, స్కార్లెట్ రోజ్ స్టాలోన్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది.

లయన్ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ సమ్మర్ లోనే న్యూయార్క్ లో మొదలవనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం యూఎస్ఏలోనే జరుగుతుందట. గతంలో టైలింగ్ పాండ్, న్యూ మీ సినిమాలకు దర్శకత్వం వహించిన అనురాగ్ రుద్ర ఈ బ్లెస్డ్ బి ది ఈవిల్ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా కోసం పలువురు టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న కంగన కొత్తగా ఏ బాలీవుడ్ సినిమానూ ఒప్పుకుంది లేదు.

Cinema

# 'సింగిల్' మూవీ రివ్యూ

సింగిల్' మూవీ రివ్యూ
నటీనటులు: శ్రీ విష్ణు-కేతిక శర్మ-ఇవానా-వెన్నెల కిషోర్ రాజేంద్ర ప్రసాద్ - వీటీవీ గణేష్ తదితరులు
సంగీతం: విశాల్ చంద్రశేఖర్
ఛాయాగ్రహణం: వేల్ రాజ్
మాటలు: భాను-నందు
నిర్మాతలు: విద్య కొప్పినీడి-భాను ప్రతాప-రియాజ్ చౌదరి

కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: కార్తీక్ రాజు యువతకు మెచ్చే కామెడీ ఎంటర్టైనర్లతో ఆ వర్గంలో మంచి ఫాలోయింగ్ సంపాదించిన యువ నటుడు.. శ్రీ విష్ణు. అతను హీరోగా 'నిను వీడని నీడను నేనే' ఫేమ్ కార్తీక్ రాజు రూపొందించిన సినిమా.. సింగిల్. గీతా ఆర్ట్స్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను 'సింగిల్' ఏమేర అందుకుందో తెలుసుకుందాం పదండి.

కథ: విజయ్ (శ్రీ విష్ణు) ఒక బ్యాంకు ఉద్యోగి. వయసు మీద పడుతున్నా తన జీవితంలోకి అమ్మాయి రావట్లేదని.. ఎన్నాళ్లిలా సింగిల్ గా ఉండాలని ఫీలవుతుంటాడు. ఆ సమయంలోనే అతడి జీవితంలోకి ఒకేసారి ఇద్దరు అమ్మాయిలు వస్తారు. అందులో ఒకరు విజయ్ ప్రేమించిన పూర్వ (కేతిక శర్మ).. మరొకరు విజయ్ ని ప్రేమించిన హరిణి (ఇవానా). ఓవైపు పూర్వను మెప్పించడానికి గట్టిగా ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు హరిణిని వదిలించుకోవడానికి కూడా అంతే కష్టపడుతుంటడు విజయ్. మరి పూర్వ తనను ప్రేమించేలా విజయ్ చేసుకోగలిగాడా.. లేక హరిణికే అతను లొంగిపోయాడా.. ఈ ఇద్దరమ్మాయిలతో తన ప్రేమాయణం చివరికి ఎలాంటి మలుపు తిరిగింది.. ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ: జాతిరత్నాలు.. మ్యాడ్.. ప్రేమలు.. ఆయ్.. గత కొన్నేళ్లలో తెలుగు యువతను బాగా ఆకట్టుకున్న కామెడీ ఎంటర్టైనర్లు. వీటన్నింట్లో కామన్ గా కొన్ని విషయాలు కొన్ని కనిపిస్తాయి. వీటిలో చెప్పుకోవడానికి బలమైన కథంటూ ఏమీ ఉండదు. పెద్దగా సీరియస్ క్యారెక్టర్లు కూడా కనిపించవు. ఎమోషన్లని.. యాక్షన్ అని వేరే రసాలేమీ వాటిలో పులిమే ప్రయత్నం చేయలేదు. పాత్రలన్నీ నాన్ సీరియస్ గా కనిపిస్తాయి. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేయడం.. క్యారెక్టర్ల మధ్య జాలీగా అనిపించే కాన్వర్జేషన్లతో సన్నివేశాలను నడిపించడం.. ఎక్కువగా డైలాగుల మీదే ఫన్ జనరేట్ చేయడానికి ప్రయత్నించడం.. ఏ దశలోనూ కథను సీరియస్ గా మార్చకపోవడం ద్వారా ప్రేక్షకుల ముఖాల్లో చిరు నవ్వు చెదరనీయకపోవడం.. ఇదే టెంప్లేట్లో ఉంటాయి ఈ సినిమాలు. 'సింగిల్' సైతం ఈ ట్రెండును అనుసరించిన సినిమానే. రెండు గంటల పైగా నిడివి ఉన్న సినిమాలో కొన్ని నిమిషాలకు మించి సీరియస్ గా అనిపించని సినిమా ఇది. తొలి సన్నివేశం నుంచి చివరి సీన్ వరకు నవ్వించడమే ధ్యేయంగా సాగిన ఈ చిత్రంలో.. కామెడీ పంచులు బ్రహ్మాండంగా పేలాయి. ఓవైపు శ్రీ విష్ణు.. ఇంకోవైపు వెన్నెల కిషోర్ కలిసి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తారు. కథాకథనాలు సాధారణంగా అనిపించినా.. ఈ ఇద్దరి కామెడీ టైమింగ్ వల్ల.. ట్రెండీ డైలాగుల వల్ల 'సింగిల్' యువత మెచ్చే మాంచి టైంపాస్ ఎంటర్టైనర్ గా తయారైంది. %శ్రీ =ము% - ఐకాన్ స్టార్ లిస్ట్ లో శ్రీనిధి చేరిందా! సోషల్ మీడియాతో బాగా మింగిల్ అయిపోయిన ఈ తరం యువతను ఆకట్టుకోవాలంటే కథ గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని లేదు. వీఎమ్



లాంగ్వేజ్ తో కామెడీ పంచులు రాసుకుని.. టైమింగ్ బాగున్న ఆర్టిస్టులతో ఆ డైలాగులను సరిగ్గా డెలివర్ చేయిస్తే చాలు.. యూత్ బాగా కనెక్ట్ అయిపోతారు. 'సింగిల్' టీం అదే చేసింది. ఇంతకుముందు తెలుగులో 'నిను వీడని నీడను నేనే' లాంటి సూపర్ నేచురల్ థ్రిల్లర్ తీసిన తమిళ దర్శకుడు కార్తీక్ రాజు.. ఈసారి తెలుగులో నడుస్తున్న ట్రెండును బాగా పట్టుకున్నాడు. యూత్ రిలేట్ అయ్యే క్యారెక్టర్లను రాసుకుని.. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేసుకున్నాడు. వాటికి సరైన ఆర్టిస్టును ఎంచుకున్నాడు. ఇక 'సామజవరగమన'తో ఈ ట్రెండుకు తగ్గ కామెడీ రైటర్లుగా పేరు తెచ్చుకున్న భాను-నందు మరోసారి తమ పెన్ పవర్ చూపించారు. సోషల్ మీడియా మీమ్స్ ను కాచి వడబోసేసినట్లుగా వాళ్లు రాసిన డైలాగులే సినిమాకు మేజర్ హైలైట్. కామెడీ పండించడంలో.. డైలాగులు పలకడంలో తనకంటూ ఒక సెపరేట్ స్టైల్ క్రియేట్ చేసుకున్న భాను-నందు డైలాగులను పట్టుకుని చెలరేగిపోయాడు. ఇక కామెడీలో చిన్న హింట్ ఇస్తే చాలు అల్లుకుపోయే వెన్నెల కిషోర్ కు హీరోతో సమానమైన స్క్రీన్ టైం ఉన్న పాత్ర.. ఫన్నీ సిచువేషన్లు కుదరడంతో నవ్వులకు లోటే లేకపోయింది. సోషల్ మీడియాలో మీమ్స్-జోక్స్ ను ఇష్టపడేవాళ్లయితే.. ఇందులో పంచులను భలేగా ఎంజాయ్ చేస్తారు. ఒకటి పట్టుకునేలోపే ఇంకోటి వచ్చి పడే పంచుల వర్షంలో తడిసి ముద్దయిపోతారు. 'సింగిల్' ట్రైలర్ చూస్తేనే.. చాలామంది హీరోలను.. పాపులర్ సినిమాల్లోని డైలాగులను అనుకరించడం.. అలాగే రియల్ లైఫ్ క్యారెక్టర్లను పేరడీ చేయడంపై ఒక అంచనా వస్తుంది. ఆ అంచనాలను మించి పంచులుంటాయి సినిమాలో. మహేష్ బాబు 'బ్యాంక్ అంటే టెంపుల్' సినిమా డైలాగ్ నుంచి మంచు మనోజ్ రియల్ 'పంది పిర్రలోడా' డైలాగ్ వరకు.. 'క్రీ అండ్ సైనైడ్'లో జాలీ జోసెఫ్ వండిన శనగల కూర నుంచి కుమారి ఆంటీ కస్టమర్లకు పెట్టే లివర్ల వరకు.. 'మీమ్' డైలాగులు ఇందులో కోకొల్లలు. చివరికి తన కల్ట్ ఫ్యాన్స్ తన సినిమాలను థియేటర్లలో కాకుండా ఓటీటీలో మాత్రమే చూస్తారంటూ స్వయంగా తన మీద తనే పంచ్ కూడా వేసుకున్నాడు శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్ తో కలిసి అతను చేసిన అల్లరే సినిమాను జాలీగా ముందుకు నడిపిస్తుంది. ముఖ్యంగా ఒక సీన్లో లుంగీతో వెన్నెల కిషోర్ చేసిన కామెడీకి కడుపు చెక్కలవ్వాల్సిందే. ఇలా ప్రేక్షకులను గట్టిగా నవ్వించే ఎపిసోడ్లు సినిమాలు ఇంకో మూణ్నాలుగున్నాయి. హీరోయిన్లు ఇద్దరితో హీరో రొమాంటిక్ ట్రాక్స్ సాధారణంగా.. కొంచెం సిల్లీగా కూడా అనిపించినా.. కామెడీ వల్ల దాని మీదికి ఎక్కువ దృష్టి పోదు. ఇవానా పాత్రను చాలా వరకు నార్మల్ గా చూపించి.. ఉన్నట్లుండి దాన్ని సీరియస్ గా మార్చి సినిమాకు కొంచెం ఎమోషనల్ టచ్ ఇవ్వాలని దర్శకుడు ప్రయత్నించాడు. ఈ ట్రాక్ అంతా సినిమాలో నాన్ సింక్ అనిపిస్తుంది. ఈ ఒక్క ఎపిసోడ్లో ప్రేక్షకులు 'సింగిల్'తో డిస్కనెక్ట్ అయిపోతారు. మళ్లీ క్లైమాక్సుని పాత స్టయిల్లో ఫన్నీగా నడిపించేశాడు దర్శకుడు. ముగింపులో ఏదైనా బలమైన సన్నివేశం ఉంటుందని అనుకుంటే.. అలాంటిదేమీ లేకుండా సాధారణంగానే ముగించాడు దర్శకుడు. దీని వల్ల క్లైమాక్స్



మరీ తేలికైపోయిన భావన కలుగుతుంది. చివర్లో సింగిల్-2కు లీడ్ ఇచ్చింది టీం. ఐతే 'సింగిల్' బాగానే టైంపాస్ చేయించినప్పటికీ.. ఇంతకుమించి ఈ కథ నుంచి పిండడానికి ఏముంది అనే ఫీలింగ్ కలుగుతుంది. కథాకథనాల సంగతి వదిలేసి.. సోషల్ మీడియా ట్రెండుకు తగ్గ కామెడీ పంచులతో నవ్వుకోవాలనుకుంటే.. రెండు గంటలు టైంపాస్ చేయాలనుకుంటే 'సింగిల్' మంచి ఛాయిసే.

నటీనటులు:

కెరీర్లో ఒక దశ వరకు మూడీ క్యారెక్టర్లకు పేరు పడ్డాడు కానీ.. ఇప్పుడు మాత్రం శ్రీ విష్ణును చూసే కోణమే మారిపోయింది. తెరపై శ్రీ విష్ణును చూడగానే యువ ప్రేక్షకుల ముఖాల్లోకి చిరు నవ్వు వస్తోంది. ఒక టిపికల్ డైలాగ్ డెలివరీతో.. కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను భలేగా నవ్విస్తున్నాడు విష్ణు. సామజవరగమన.. స్వాగ్ తర్వాత ఈ సినిమాలో శ్రీ విష్ణు బాగా నచ్చేస్తాడు. నాన్ స్టాప్ కామెడీతో అతను ఆకట్టుకున్నాడు. తన లుక్స్ కంటే కామెడీకి ఫ్యాన్స్ ఉన్నారంటూ అతను సినిమాలో చెప్పిన డైలాగ్ వాస్తవమే. శ్రీ విష్ణు బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పాత్రనే ఇచ్చాడు దర్శకుడు. ఇక వెన్నెల కిషోర్ గురించి చెప్పేదేముంది? మళ్లీ తన టాలెంటుకు తగ్గ పాత్రలు ఇస్తున్నారు దర్శకులు. ఎప్పుడూ చేసే 'హీరో వల్ల నానా అవస్థలు పడే ఫ్రెండు' క్యారెక్టరే అయినా.. కామెడీ సిచువేషన్లు బాగా కుదరడంతో అతను చెలరేగిపోయాడు. తన కోసమే చూడాల్సిన సీన్లున్నాయి 'సింగిల్'లో. హీరోయిన్లు కేతిక శర్మ-ఇవానా ఇద్దరూ పాత్రలకు సరిపోయారు. వాళ్ల పెర్ఫామెన్స్ ఓకే. రాజేంద్ర ప్రసాద్ కొన్ని నిమిషాలు కనిపించే సీరియస్ పాత్ర చేశాడు. దాని ఇంపాక్ట్ పెద్దగా లేకపోయింది. వీటీవీ గణేష్ తన మార్కు కామెడీతో ఆకట్టుకున్నాడు. మిగతా ఆర్టిస్టులు మామూలే.


సాంకేతిక వర్గం:

విశాల్ చంద్రశేఖర్ పాటలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. 'సింగిల్' పాటలకు ప్రాధాన్యమున్న సినిమా కాదు కానీ.. ఉన్న వాటిలో మళ్లీ వినాలనిపించేవేవీ లేవు. విశాల్ నేపథ్య సంగీతం సినిమా నడతకు తగ్గట్లుగా హుషారుగా సాగింది. వేల్ రాజ్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన మేర ఉన్నాయి. భాను-నందు డైలాగులు సినిమాకు పెద్ద అసెట్కాకు పెద్ద. ఇక దర్శకుడు కార్తీక్ రాజుకు.. ప్రస్తుతం తెలుగులో నడుస్తున్న కామెడీ సినిమాల ట్రెండును బాగానే అర్థం చేసుకుని సింపుల్ కథ రాసుకున్నాడు. శ్రీ విష్ణు-వెన్నెల కిషోర్ లకు తగ్గ క్యారెక్టర్లు రాసి.. కామెడీ ప్రధానంగా సినిమాను బాగానే నడిపించాడు. కథ సాధారణంగా అనిపించినా.. బోర్ కొట్టని అతడి కథనంతో మార్కులు కొట్టేశాడు.

**చివరగా :సింగిల్.. నవ్వులతో**


**మింగిల్ రేటింగ్-2.75/5**

## రజినీ రికార్డు బ్రేకింగ్ రెమ్యూనరేషన్.. నిజమెంత?




కోలీవుడ్ సూపర్‌స్టార్ రజినీకాంత్ ఏడు పదుల వయసులో కూడా వరుసపెట్టి సినిమాలు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నారు. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. కూలీ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. కూలీ తర్వాత రజినీకాంత్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ కు సీక్వెల్ గా జైలర్2 చేస్తున్న సంగతి తెలిసిందే. అప్పటివరకు వరుస ఫ్లాపులతో ఉన్న రజినీకాంత్ కు జైలర్ సినిమా ఇచ్చి బూస్టప్ అంతా ఇంతా కాదు. నెల్సన్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. రజినీ కెరీర్లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమా రూ. 600 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రజినీ స్టైలిష్ యాక్టింగ్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ క్యామియో, అనిరుధ్ మ్యూజిక్ జైలర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాయి. అలాంటి జైలర్ కు సీక్వెల్ గా జైలర్2 కు తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. జైలర్2 ను ఈసారి డైరెక్టర్ నెల్సన్ జైలర్ కు మించేలా మరింత భారీ గా ప్లాన్ చేస్తున్నాడట. కళానిధి మారన్ సన్ పిక్చర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో జైలర్2 ను నిర్మిస్తున్నాడు. జైలర్2 కు రజినీకాంత్ తీసుకోబోయే రెమ్యూనరేషన్ గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. జైలర్2 కోసం రజినీ ఏకంగా రూ.260 కోట్లు తీసుకుంటున్నట్టు రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమైతే కోలీవుడ్ లోనే కాకుండా భారతదేశంలోనే ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోగా రజినీ రికార్డుకెక్కుతాడు. జైలర్2 కు అనిరుధ్ సంగీతం అందిస్తుండగా, శివరాజ్ కుమార్, మోహన్ లాల్ తో పాటూ మరికొందరు స్టార్లు కూడా గెస్ట్ రోల్స్ చేసే అవకాశముంది. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే రికార్డులు సృష్టించిన జైలర్2 వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఇండియన్ ఆర్మీకి అండగా రౌడీ - నేను సైతం - !



దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ గత కొన్ని దశాబ్దాలుగా తీవ్రవాదాన్ని, తీవ్రవాదుల్ని పెంచి పోషిస్తూ మనపై దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇంత కాలం సహనం, శాంతి అంటూ ఓపికగా ఎదురు చూసిన భారత్ పహల్గావ్ ఘటనతో పాక్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆపరేషన్ సింధూర్ పేరుతో ఆపరేషన్ మొదలు పెట్టి షాక్ ఇచ్చింది. ఆక్రమిత పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఈ నెల 7న అర్థ రాత్రి మెరుపు దాడులు చేసింది. పీఓకేలెఓ ఉన్న ఉగ్ర స్థావరాలని నేలమట్టం చేసి పాక్ ఉగ్రవాదాన్ని ఎలా పెంచి పోషిస్తుందో యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ హఠాత్పరిణామానికి షాక్ కు గురైన పాక్ మన స్థావరాలపై దొంగదెబ్బతీసే ప్రయత్నం చేసింది. దీనికి ధీటుగా స్పందించిన ఇండియన్ ఆర్మీ దాయిది దేశంపై మెరుపు దాడులు చేయడం మొదలు పెట్టింది. ఇండియన్ ఆర్మీ ధైర్యసాహసాలు, పాక్ కుటిలత్వాన్ని దెబ్బతీస్తున్న తీరుకు ఫిదా అవుతున్న సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సైన్యానికి మద్దతు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ ఆర్మీకి అండగా నిలుస్తున్నారు. మేమున్నాం ధైర్యంగా ముందుకు సాగండి అంటూ ప్రోత్సహిస్తున్నారు. ఇదిలా ఉంటే రౌడీ హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. %-%నాట్ జస్ట్ మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా%-% రాబోయే వారాలకు %-%రౌడీ బ్రాండ్ అమ్మకాల్లో కొంత భాగాన్ని భారత సాయుధ దళాలకు విరాళంగా అందిస్తాం. జై హింద్ మీ విజయ్%-% అంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. దాయాది దేశంతో యుద్ధం జరుగుతున్న వేళ నేను సైతం అంటూ రౌడీ హీరో ఇలా ముందుకు రావడంతో అభిమానులు, సినీ లవర్స్ విజయ్ దేవరకొండపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ %-%కింగ్‌డమ్%-%లో నటిస్తున్న విషయం తెలిసిందే. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించినప ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. విజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్న ఈ మూవీ ఈ నెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.




# శ్రీకాంత్ 'ఆచార్య'.. ఆ కథేంటి?




2013 - ఆచార్య - అనగానే చిరంజీవి, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన డిజాస్టర్ మూవీనే గుర్తుకు వస్తుంది. కొరటాల శివ డైరెక్ట్ చేసిన ఈ యాక్షన్ డ్రామా భారీ అంచనాల నడుమ 2022లో విడుదలై ఘోరమైన విమర్శలను మూటగట్టుకుంది. బడ్జెట్ లో కనీసం సగం వసూళ్లను కూడా రాబట్టలేకపోయింది. ఈ మెగా ఆచార్య గురించి పక్కన పెడితే.. గతంలో శ్రీకాంత్ హీరోగా ఒక %-% ఆచార్య%-% పట్టాలెక్కిందన్న విషయం మీకు తెలుసా? 2013లో జరిగిన సంగతిది.. రక్ష సినిమా ఫేమ్ వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో శ్రీకాంత్ హీరోగా ఆచార్య పేరుతో ఓ సినిమా ప్రకటించబడింది. లేపాక్షి బ్యానర్ పై గురురాజ్ ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సినిమాను అనౌన్స్ చేయడమే కాదు.. ఓపెనింగ్ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. లాంఛింగ్ ఈవెంట్ లో శ్రీకాంత్ పై క్లాప్ కొట్టారు సునీల్. హైదరాబాద్ లోనే ఆచార్య సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. లవ్ స్టోరీ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. అందుకు తగ్గట్లే %-% వార్నింగ్: లవ్ ఈజ్ ఇంజూరియస్ టు యూత్%-% అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ ను సినిమాకు పెట్టారు. అయితే ఏమైందో ఏమో గానీ.. ఫస్ట్ షెడ్యూల్ ముగిశాక ఆచార్య ఆగిపోయింది. ఆ తర్వాత ఎవరూ ఈ మూవీని రిస్టార్ట్ చేసే ప్రయత్నం చేయలేదు సరికదా దాని వొంక కూడా చూడలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్లనో లేక మరే ఇతర కారణం వల్లనో శ్రీకాంత్ ఆచార్య ఆరంభంలోని అటకెక్కింది. కాగా, హీరోగా ఫేడౌట్ అయ్యాక శ్రీకాంత్ సహాయక నటుడిగా మారిన సంగతి తెలిసిందే. సౌత్ భాషా చిత్రాల్లో బలమైన క్యారెక్టర్ రోల్స్ పోషించడమే కాకుండా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రతినాయకుడిగానూ శ్రీకాంత్ అలరిస్తున్నారు. మరోవైపు ట్రెండ్ ను ఫాలో అవుతూ వెబ్ సిరీస్‌లలో కూడా యాక్ట్ చేస్తున్నారు. ఈ ఏడాది తెలుగులో %-% గేమ్ ఛేంజర్%-, -% అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి%-% వంటి చిత్రాల్లో శ్రీకాంత్ కనిపించారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.saisuryaadaily @gmail.com